Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు

లోపలి పేజీలో

విజయవాడ Vijayawada | సంపుటి:14 Vol.No.14 | సంచిక:62 Issue No.62 | శుక్రవారం Friday | జులై 11, 2025 11 July 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# మహిళలను కించపరిచే పదాలు మానేయాలి

-శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం
-డాక్టర్ అవుతానన్న విద్యార్థినికి అండగా ఉంటానని లోకేష్ భరోసా
-ఇస్రో శాస్త్రవేత్త కావాలన్న మరో విద్యార్థినిని అభినందించిన మంత్రి

-అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది
-కొత్తచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

ప్రజాభూమిప్రతినిధి,కొత్తచెరువు:-
చదువును ఆచరణలో పెడితేనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీసత్య సాయి జిల్లా కొత్తచెరువులోని జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచనలిచ్చారు. తరగతి గదికి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. చంద్రబాబుతో పాటు మంత్రి లోకేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెగా పీటీఎం 2.0 కార్యక్రమం: శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ హాజరయ్యారు. పాఠశాలకు చేరుకున్న చంద్రబాబుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన సీఎం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. విద్యార్థుల చదువుతున్న తీరుపై ఆరా తీశారు. పిల్లల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించారు.

ఉపాధ్యాయుడిగా మారిన సీఎం: అనంతరం పాఠశాల లో ఒక్కొక్క తరగతి గదిని పరిశీలించిన సీఎం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. డిజిటల్ తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటించారు. 8వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సమయంలో మంత్రి లోకేశ్ పిల్లలతో కలిసి కూర్చొని శ్రద్ధగా పాఠం విన్నారు. విద్యార్థులకు పాఠం బోధించిన అనంతరం సీఎం చంద్రబాబు పిల్లలను ప్రశ్నలు అడిగారు.

మిగతా 2లో

## కోటి మొక్కలపై పవన్‌కల్యాణ్ సవాల్.. స్వీకరిస్తున్నానన్న లోకేశ్



ప్రజాభూమిప్రతినిధి,కొత్తచెరువు:-
విద్యాశాఖ ద్వారా రాష్ట్రంలో కోటి మొక్కలు నాటుతామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని వెల్లడించారు. ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని పవన్ కల్యాణ్ సవాల్ విసిరారని గుర్తు చేశారు. పవన్ సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని, విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు నాటుతామని లోకేశ్ స్పష్టం చేశారు.శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల (మెగా పీటీఎం-2.0) సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం, టీచర్లు కలిసి విద్యార్థులను అద్భుతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నామని వెల్లడించారు.

మిగతా 2లో

## మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా మాట్లాడుతున్నారు..చంద్రబాబుపై జగన్ విమర్శలు

**మామిడి రైతులపై తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు అంటూ జగన్ విమర్శ**
**నిరసన తెలిపిన రైతులను రౌడీలుగా చిత్రీకరించడం దారుణమని వెల్లడి**
**మీ ఫ్యాక్టరీల కోసమేనా ఈ కుట్ర అంటూ సర్కారుపై జగన్ ఆరోపణల వర్షం**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
మామిడి రైతుల సమస్యలపై నిరసన తెలుపుతున్న వారిని రౌడీషీటర్లుగా, అసాంఘిక శక్తులుగా చిత్రీకరిస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయనకు మద్దతిస్తున్న ఎల్లో మీడియా సంస్థలు మరింతగా దిగజారిపోయాయంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి, ఆ మీడియాకు ఉన్న బాధ్యతారాహిత్యం, తేలికభావం ఈ వక్రీకరణలతో బయటపడిందని మండిపడ్డారు. బంగారుపాళ్యంలో తాను చేపట్టిన పర్యటనకు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా, వందల మందికి నోటీసులు ఇచ్చి నిర్బంధించినా వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని జగన్ పేర్కొన్నారు.



మిగతా 2లో

## ఐదు దేశాల పర్యటనను ముగించుకుని భారత్‌కు చేరుకున్న మోదీ



**8 రోజుల విదేశీ పర్యటన ముగించుకుని భారత్‌కు వచ్చిన ప్రధాని**
**ఒకే పర్యటనలో మూడు దేశాల అత్యున్నత పురస్కారాలు**
**2014 నుంచి మోదీకి ఇప్పటివరకు 27 అంతర్జాతీయ పురస్కారాలు**

## వాళ్లను భర్తీ చేయడం ఏఐ వల్ల కూడా కాదు: బిల్ గేట్స్



**ఏఐతో ఉద్యోగాలపై ఆందోళనల నేపథ్యంలో బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు**
**వచ్చే 100 ఏళ్ల వరకు ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదు**
**ఏఐ కేవలం అసిస్టెంట్ మాత్రమే, పూర్తి ప్రత్యామ్నాయం కాదు**
**కోడింగ్‌కు సృజనాత్మకత, మానవ మేధస్సు అత్యంత కీలకం**
**ఏఐతో ముప్పుపై తనకూ ఆందోళన ఉందని అంగీకరించిన గేట్స్**
**ఏఐని సరిగ్గా వాడితే ఉత్పాదకత, ఖాళీ సమయం పెరుగుతాయి**



## ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రభాకర్ రావు అరెస్ట్‌పై స్టే ఎత్తివేయాలని సుప్రీంకోర్టుకు సిట్

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం
ఢిల్లీకి చేరుకున్న సిట్ ప్రత్యేక బృందం
ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపు రద్దుకు పిటిషన్
విచారణకు ఆయన సహకరించడం లేదని ఆరోపణ
కస్టోడియల్ విచారణకు అనుమతి కోరనున్న అధికారులు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విషయంలో సిట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయనకు సుప్రీంకోర్టు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీ బాట పట్టారు.ఈ కేసు విచారణలో భాగంగా వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరితో కూడిన సిట్ బృందం ఢిల్లీకి చేరుకుంది. ప్రభాకర్ రావు విచారణకు ఏమాత్రం సహకరించడం లేదని, ఆయనను కస్టడీలోకి తీసుకుని విచారిస్తేనే కీలక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని సిట్ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన అరెస్ట్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని కోరుతూ గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైంది.

మిగతా 2లో

## బంగారు పాళ్యం వైసీపీ మామిడికాయ సినిమా'ను రక్తి కట్టించారు: షర్మిల



తోతాపురి రైతుల కష్టాలపై ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆవేదన
కూటమి ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంలో విఫలమైందని విమర్శ
బంగారుపాళ్యంలో జగన్ పర్యటన ఓ రాజకీయ డ్రామా అని ఆరోపణ
జగన్‌కు కూటమి ప్రభుత్వం, పోలీసులు సహకరించారని సంచలన వ్యాఖ్య
రైతుల సమస్యపై తక్షణం ఉన్నత స్థాయి కమిటీ వేయాలని డిమాండ్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
రాష్ట్రంలో అధికార కూటమి, ప్రతిపక్ష వైసీపీ మధ్య "నువ్వు కొట్టినట్లు చెయ్యి, నేను ఏడ్చినట్లు చేస్తా" అన్నట్లుగా వ్యవహారం నడుస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఒకవైపు తోతాపురి మామిడి రైతులు ధరలు పతనమై కన్నీరు పెడుతుంటే, మరోవైపు ఈ రెండు పార్టీలు రాజకీయ డ్రామాలకు తెరలేపాయని ఆమె సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు.బంగారుపాళ్యంలో వైఎస్ జగన్ పర్యటనను ఆమె ఓ పెద్ద నాటకంగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వ దర్శకత్వంలో, పోలీసుల సహకారంతో ఈ "బంగారుపాళ్యం వైసీపీ మామిడికాయ సినిమా"ను రక్తి కట్టించారని ఎద్దేవా చేశారు. పరామర్శల పేరుతో వేలాది మందితో బలప్రదర్శన చేస్తుంటే, ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించిందని విమర్శించారు. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడు కావడం, వారి మధ్య అక్రమ పొత్తు ఉండటం వల్లే రాష్ట్రంలో ఆయనకు పూర్తి స్వేచ్ఛ లభిస్తోందని, అందుకే ఎలాంటి చర్యలు ఉండటం లేదని షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## బీజేపీ అసమర్థ పాలన వల్లే వంతెన, విమాన ప్రమాదాలు : ఖర్గే

న్యూఢిల్లీ:కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నేతలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బీజేపీ నాయకత్వ సంక్షోభం, అసమర్థ పాలన కారణంగా అన్ని విభాగాల్లోనూ అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. అందుకే గుజరాత్‌లో వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి విషాద ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. సమయం వచ్చినప్పుడు బీజేపీ నాయకులకు ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'దేశంలో ప్రమాదాలు సర్వసాధారణం అయ్యాయి. కొన్ని సార్లు రైలు ప్రమాదాలు. మరికొన్ని సార్లు వంతెనలు ప్రారంభించిన కొద్దిరోజులకే పగుళ్లు ఏర్పడటం.

అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాదం నుంచి ప్రజల ఇంకా కోలుకోకముందే వంతెన ప్రమాదం జరిగింది. ఆ వార్త నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది. 12 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. నివేదికల ప్రకారం మూడేళ్ల క్రితమే వంతెన ప్రమాదకరంగా ఉన్నట్లు హెచ్చరికలు వచ్చాయి. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 2021 నుంచి గుజరాత్‌లో ఇది ఏడో వంతెన ప్రమాదం' అని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## 2029 లో పీఎం అతనే !



ఇది జోస్యం కాదు, సర్వే అంతకంటే కాదు, అధ్యయనం కూడా కాదు, రాజకీయ విశ్లేషణ గా చెప్పొచ్చు. జరుగుతున్న పరిణామాలను నిజంగా విశ్లేషించుకుంటే కనుక అతనే సువిశాల భారత దేశానికి కాబోయే ప్రధాన మంత్రి అన్నది ఒక విశ్లేషణగా ఉంది ఆయన ఎవరో కాదు కేంద్రంలో గత పదకొండేళ్లుగా నిరాటంకంగా సాగుతున్న ఎన్డీయే ప్రభుత్వంలో నంబర్ టూ. బీజేపీలో అగ్ర నేత. అటు పార్టీ ఇటు ప్రభుత్వంలో తనదైన శైలిలో క్రియాశీల పాత్రతో బలమైన ముద్ర వేసిన ఆయనే అమిత్ షా. ఆయన అత్యంత శక్తివంతమైన హోం మంత్రిగా ఉన్నారు. ఆయన ప్రధాని నరేంద్ర మోడీ తరువాత స్థానంలో ఉన్నారు. నరేంద్ర మోడీ ఆయనది గొప్ప జోడీ. బీజేపీలో ఆనాడు వాజ్ పేయ్ ఎల్ కే అద్వానీ మాదిరిగా ఈ ద్వయం కూడా కమలం పార్టీని మరింతగా పరుగులు పెట్టించింది. ఈ ఇద్దరూ కలసి బీజేపీకి సరికొత్త రాజకీయ చరిత్రను లిఖించారు. ఇక వరుసగా మూడు సార్లు ప్రధానిగా ఉంటూ వచ్చిన నరేంద్ర మోడీ 2029లో సైతం ప్రధాని అవుతారా అంటే ఏమో డౌటే అన్న మాట వినిపిస్తోంది. ఆనాటికి మోడీకి ఎనభై ఏళ్ళు వస్తాయి. దాంతో ఆయన రాజకీయంగా విశ్రాంతి తీసుకుంటారని అలా ఖాళీ అయిన ప్రధాని పీఠాన్ని అమిత్ షా అధిరోహించి ఆ స్థానాన్ని భర్తీ చేస్తారని చాలా రకాలుగా ప్రచారం సాగుతూనే ఉంది. అది పుకారుగా ఊహాగానాలుగా కూడా వ్యాప్తిలో విస్తృతంగా ఉంది. ఇదిలా ఉంటే ఇపుడు అమిత్ షా హోం మంత్రి కదా మోడీ ప్రధానిగా మరో నాలుగేళ్ళ పాటు ఉంటారు కదా 2029 గురించి ఇపుడు ఎందుకీ చర్చ అని అనుకోవచ్చు. దానికి అమిత్ షా తాజాగా చేసిన కొన్ని వ్యాఖ్యలు ఆస్కారాన్ని కల్పించాయని చెప్పాల్సి ఉంది. తాజాగా అమిత్ షా సహకార సంఘాల మహిళా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఎపుడో జరగబోయే తన రాజకీయ రిటైర్ మెంట్ గురించి ప్రస్తావించారు. రిటైర్మెంట్ తరువాత తాను వ్యవసాయం చేస్తాను అని అమిత్ షా అన్నారు. అలాగే వేదాలు ఉపనిషత్తులు చదువుకుంటూ ఆధ్యాత్మిక లోకం లో ఉంటాను అని చెప్పారు. అయితే రాజకీయంగా చూస్తే అమిత్ షాది పదవీ విరమణ చేసే వయసు ఏమీ కాదు. ఆయన హోం మంత్రిగా కేంద్రంలో గత ఆరేళ్ళుగా ఉంటూ వస్తున్నారు. అంతకు ముందు జాతీయ బీజేపీకి ప్రెసిడెంట్ గా ఉన్నారు. దాని కంటే ముందు గుజరాత్ లో మోడీ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంలో హోం మంత్రిగా ఉన్నారు. ఇక అమిత్ షా చూస్తే రాజకీయంగా మంచి పండు వయసులో ఉన్నారు ఆయన ఇంకా ఎక్కాల్సిన శిఖరాలు చాలా ఉన్నాయని అభిమానులు అంటారు. మరి వాటిని పక్కన పెట్టేసి సడెన్ గా ఆయన తన పదవీ విరమణ గురించి చెప్పడంతో అందరి ఆలోచనలు దాని మీదకు మళ్ళుతున్నాయి. ఇక రాజకీయ విశ్లేషణలు చూస్తే మరింత ఆసక్తిని రేపుతున్నాయి. అమిత్ షా రిటైర్మెంట్ గురించి ప్రస్తావించారంటే దాని కంటే ముందు లక్ష్యాలు బహు దగ్గరలో ఉన్నట్లేనా అన్నది కూడా చర్చగా ఉంది. మరో వైపు చూస్తే కేంద్రంలో బలమైన నాయకులుగా మోడీ అమిత్ షా ఉన్నారు. బీజేపీలోనూ అంతే. మరి మోడీ కనుక 2029 ఎన్నికల తరువాత తప్పుకుంటే ప్రధాని అయ్యేది కచ్చితంగా అమిత్ షాయే అన్న ప్రచారం కూడా ఉంది అందుకే ఆయననేనా కాబోయే ప్రధానమంత్రి అని అంతా అంటున్నారు. ఇక చూస్తే కనుక దేశంలో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అవి 2027 చివరిలో జరుగుతాయని అంటున్నారు. అలా విశ్లేషిస్తే బీజేపీకి నాలుగవ సారి విజయం సాధించి పెట్టిన తరువాత మోడీ తప్పుకుంటారా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. బీజేపీలో చూస్తే మరి కొంత మంది పేర్లు కూడా ప్రధాని రేసులో ఉన్నాయని చెబుతారు. అందరి కంటే ముందుగా నితిన్ గడ్కరీ కూడా ఉన్నారు. ఆయన ఈ మధ్యనే ఒక చానల్ కి ఇంటర్వ్యూ ఇస్తూ చూస్తూ ఉండండి రాబోయే కాలంలో ఏమి జరుగుతుందో అని ఊరించారు. అంటే ఆయన ప్రధాని ప్లేస్ లోకి వస్తారా అన్నది కూడా చర్చగా వస్తోంది. అయితే మోడీ అమిత్ షా ఇద్దరూ ఒక్కటే మాట బాట కాబట్టి మోడీ వారసుడు ఎవరు అంటే ఠక్కున గుర్తుకు వచ్చే పేరు అమిత్ షా అనే అంటారు. దాంతో మోడీ రిటైర్మెంట్ ఇపుడు గురుకు వస్తోంది. అమిత్ షా రిటైర్మెంట్ అని అన్నారు కానీ దాని కంటే ముందు మోడీ రిటైర్మెంట్ ఎపుడు అని ప్రశ్న వేసుకుంటే జవాబు కానీ తగిన విధంగా విశ్లేషణ కానీ వస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా బీజేపీలో ప్రస్తుతం ఉక్కు మనిషిగా పేరున్న అమిత్ షా తన లక్ష్యాలను అన్నీ సాధించుకున్న మీదటనే వానప్రస్తాశ్రమం స్వీకరిస్తారు అని అంటున్నారు. అంటే మోడీ నుంచి పగ్గాలు అందుకున్న తరువాతనే అన్న మాట. ఇక గుజరాత్ నుంచి మోడీ ప్రధాని అయ్యారు. మళ్ళీ అదే గుజరాత్ నుంచి రాబోయే కాలానికి కాబోయే ప్రధానిగా అమిత్ షా వస్తున్నారా అంటే ఇపుడున్న రాజకీయ వాతావరణం చూస్తే అది జరిగినా ఆశ్చర్యం లేదని చెప్పాల్సి ఉంటుంది. మొత్తం మీద ప్రధాని పీఠానికి అతి దగ్గరగా మాత్రం అమిత్ షా ఉన్నారు అన్నది నిస్సందేహం.

## మహిళలను కించపరిచే పదాలు మానేయాలి

మొదటిపేజీ తరువాయి

వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. పిల్లల సందేహాలను నివృత్తి చేశారు. భవిష్యత్తులు ఎలా ఎదగాలనుకుంటున్నారనే విషయాన్ని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. జీవితాలు బాగు పరుచుకునేందుకు బాగా చదువుకోవాలని సీఎం వారికి సూచించారు. విద్యార్థులతో కలిసి ఫొటోలు దిగిన సీఎం వారు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. మరింతగా ఉన్నతంగా ఎదగాలని ప్రోత్సహించారు.

దీనికోసం 1998లోనే అనుకున్నా: పాఠశాలలు పవిత్ర దేవాలయాలని పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని 1998లో అనుకున్నట్లు చెప్పారు. చదువుకుని పైకి వచ్చిన వారు స్కూళ్లకు ఎంతోకొంత చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. మగ పిల్లల కంటే ఆడపిల్లలు తక్కువ కాదన్న సీఎం అందుకే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చామన్నారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. గడిచిన ఐదేళ్లలో ఒక్క టీచర్‌ను కూడా నియమించలేదన్న ముఖ్యమంత్రి ఉపాధ్యాయులు లేకుండా విద్యాసంస్కరణలు ఎలా తెచ్చారో జగనే చెప్పాలన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

తమలాంటి వారికి ఎంతో మేలు: కూటమి ప్రభుత్వం అందజేస్తున్న తల్లికి వందనంతో ఎంతో మంది జీవితాలు మారుతున్నాయని విద్యార్థులు అన్నారు. కొత్తచెరువు జడ్పీ పాఠశాల పీటీఎంలో పాల్గొన్న విద్యార్థులు తాము చూసిన అనుభవాలను సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం వల్ల తమ లాంటి పేదవారికి ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని సి.అంజలి, ఆమె తల్లి సి.రాధమ్మను పలకరించిన మంత్రి లోకేష్.. మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. రాధమ్మ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తనకు ఇద్దరు పిల్లలని, ఆర్థిక పరిస్థితులు బాగాలేక కుమారుడు భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తాయని, కుమార్తె సి.అంజలి 9వ తరగతి చదువుతోందని వివరించారు. తాను టైలరింగ్ చేస్తానని, నెలకు రూ.10వేల వరకు ఆదాయం వస్తుందని చెప్పారు. మంత్రి స్పందిస్తూ.. కుమారుడిని పనికి పంపడం తనకు బాధగా ఉందని, కుమార్తెను బాగా చదివించాలని సూచించారు. తాను అన్నివిధాల అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఏం కావాలనుకుంటున్నావని అంజలిని ప్రశ్నించగా.. తాను డాక్టర్ అవుతానంటూ విద్యార్థిని సమాధానం ఇచ్చింది. బాగా చదుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆల్ ది బెస్ట్ చెప్పారు. పదో తరగతి చదివే బిందుప్రియ అనే విద్యార్థిని పలకరించిన మంత్రి లోకేష్.. భవిష్యత్ లక్ష్యం ఏమిటని ప్రశ్నించారు. తాను ఇస్రో శాస్త్రవేత్త కావాలనేది లక్ష్యమని, గతేడాది ఇస్రో టూర్ లో పాల్గొన్నానని, అప్పుడే ఇస్రో శాస్త్రవేత్త కావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నానని బదులిచ్చింది. మంత్రి లోకేష్ స్పందిస్తూ.. నిన్నటి కేబినెట్ లో ఏపీ స్పేస్ పాలసీని ఆమోదించామని ఈ సందర్భంగా తెలిపారు. బిందుప్రియకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు తిన్న ప్లేట్ ను స్వయంగా తీసిన మంత్రివిద్యార్థులు, తల్లిదండ్రులతో సహపంక్తి భోజనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు తిన్న ప్లేట్ ను మంత్రి నారా లోకేష్ స్వయంగా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటి మొక్కలపై పవన్‌కల్యాణ్ సవాల్.. స్వీకరిస్తున్నానన్న లోకేశ్

మొదటిపేజీ తరువాయి

ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మారుస్తామన్నారు. ప్రతి విజయం వెనుక ఒక గురువు ఉంటారని మంత్రి లోకేశ్ తెలిపారు. మన ఎదుగుదలను కోరుకునేది, తరగతి గదిలో జీవిత పాఠాలు చెప్పేది గురువన్నారు. మనకు నడక, బాధ్యత నేర్పేది అమ్మ, అందుకే తల్లి పట్ల గౌరవం పెంచడానికే తల్లికి వందనం పథకాన్ని తీసుకువచ్చామన్నారు. ప్రస్తుతం పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారని వెల్లడించారు. షైనింగ్ స్టార్స్ ద్వారా నిరుపేద కుటుంబాల పిల్లకు ఆర్థిక సాయం చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యతలేని యూనిఫామ్‌లు ఇచ్చారని మండిపడ్డారు. పాఠశాలల్లో రాజకీయాలకు ఎక్కడు తావు లేదన్నారు. ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జరుగుతోందని వెల్లడించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.

## మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా మాట్లాడుతున్నారు

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ తీరుపై రైతుల్లో ఉన్న ఆగ్రహాన్ని రాష్ట్రమంతా చూసిందన్నారు. ఈ క్రమంలో, తమకు జరుగుతున్న తీవ్ర నష్టాన్ని దేశం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో కొందరు రైతులు రోడ్లపై మామిడికాయలు పోసి నిరసన తెలిపారని, దీనిని నేరంగా చూపిస్తూ రైతులను, వారికి మద్దతిస్తున్న ప్రతిపక్షాన్ని దొంగలుగా చిత్రీకరించడం సిగ్గుచేటని అన్నారు. "మామిడి రైతులకు కష్టాలే లేనట్టు, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టు మీరు రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఉంటుందా? పాలకుడినని చెప్పుకోవడానికి చంద్రబాబుకు, పత్రికలమని చెప్పుకోవడానికి మీ ఎల్లో మీడియాకు సిగ్గుండాలి?" అని జగన్ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. మామిడి రైతులు నిజంగా కష్టాల్లో లేకపోతే, ప్రభుత్వం ఎందుకు కిలోకు రూ.4 ఇస్తామని ప్రకటించిందని జగన్ నిలదీశారు. ఫ్యాక్టరీలు కిలో రూ.8 చొప్పున కొనాలని దొంగ ఆదేశాలు ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. తన పర్యటన ఖరారు కాగానే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఢిల్లీకి ఎందుకు పంపారని అడిగారు. కర్ణాటకలో కిలో మామిడిని రూ.16 కనీస మద్దతు ధరకు కొంటామని కేంద్ర ప్రభుత్వం, ఎన్డీయే భాగస్వామి జేడీఎస్ నేత కుమారస్వామికి లేఖ రాయడాన్ని ఆయన గుర్తుచేశారు. "ఒకవైపు రైతులు నష్టపోతున్నారని మీరే అంగీకరిస్తూ, ఆ నష్టాన్ని మేం ఎత్తిచూపితే మాపై, రైతులపై ఈ దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఎందుకు?" అని జగన్ నిలదీశారు.

**మా పాలనతో పోల్చుకోండి**

గత ఏడాది తమ ప్రభుత్వ హయాంలో మామిడికి కిలోకు రూ.25 నుంచి రూ.29 వరకు ధర లభించిందని, కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ధరలు దారుణంగా పడిపోయాయని జగన్ విమర్శించారు. ప్రతి ఏటా మే 15లోగా తెరుచుకోవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను నెలరోజులు ఆలస్యంగా, అదీ కొన్నింటిని మాత్రమే ఎందుకు తెరిచారని ప్రశ్నించారు. "మీ గల్లా ఫ్యాక్టరీకి, మీ శ్రీని ఫుడ్స్‌కు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఉద్దేశపూర్వకంగా దోపిడీకి ఆస్కారం కల్పించడం లేదా?" అని ఆయన ఆరోపించారు. కిలోకు రూ.2.5 నుంచి రూ.3కు రైతులు అమ్ముకుంటున్న దయనీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, దీనిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

**అన్ని పథకాలకూ మంగళం పాడారు**

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వరి నుంచి మామిడి వరకు ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడం లేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో రూ.3 వేల కోట్లతో ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధితో రూ.7,800 కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్నామని, ఈ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా వంటి పథకాలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఆర్బీకేలు, ఈ-క్రాప్, టెస్టింగ్ ల్యాబ్‌ల వంటి వ్యవస్థలను నిర్వీర్యం చేసి రైతులకు అండగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని రైతులకు తోడుగా నిలబడాలని చంద్రబాబుకు జగన్ హితవు పలికారు.

## బంగారు పాళ్యం వైసీపీ మామిడికాయ సినిమా'ను రక్తి కట్టించారు: షర్మిల

మొదటిపేజీ తరువాయి

తోతాపురి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని షర్మిల దుయ్యబట్టారు. కిలోకు 16 రూపాయలు ఇస్తే తప్ప తాము కోలుకోలేమని రైతులు వేడుకుంటుంటే, మార్కెట్లో 4 రూపాయలకు మించి ధర పలకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాత్రం 12 రూపాయలు ఇచ్చి న్యాయం చేశామని అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు.ఇది రైతుల కోసం జగన్ చేస్తున్న పోరాటం కాదని, కేవలం డబ్బుతో కూడిన బలప్రదర్శన అని షర్మిల స్పష్టం చేశారు. రైతులపై జగన్ కనబరుస్తున్నది మొసలి కన్నీరేనని ఆమె వ్యాఖ్యానించారు. తోతాపురి రైతుల సమస్యలపై తక్షణం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రభాకర్ రావు అరెస్ట్‌పై స్టే ఎత్తివేయాలని సుప్రీంకోర్టుకు సిట్

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే ఐదుసార్లుగా దాదాపు 40 గంటల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. అయితే, ప్రతిసారీ ఆయన పొంతనలేని సమాధానాలు ఇస్తూ దర్యాప్తును తప్పుదోవ పట్టిస్తున్నారని అధికారులు పేర్కొంటున్నారు. పై అధికారుల ఆదేశాల ప్రకారమే తాను నడుచుకున్నానని ఆయన చెబుతుండగా, ఆయన ఆదేశాలతోనే తాము ఫోన్ ట్యాపింగ్ చేశామని ఇప్పటికే అరెస్టయిన ఇతర నిందితులు వాంగ్మూలం ఇచ్చారు. ఈ వైరుధ్యాల నేపథ్యంలో, ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయరాదన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులను రద్దు చేయించడం ద్వారా, కస్టోడియల్ విచారణకు మార్గం సుగమం చేసుకోవాలని సిట్ అధికారులు యోచిస్తున్నారు.

## ఐదు దేశాల పర్యటనను ముగించుకుని భారత్‌కు చేరుకున్న మోదీ

న్యూఢిల్లీ:ప్రధాని మోదీ తన ఎనిమిది రోజుల విదేశీ పర్యటనలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఒకే పర్యటనలో ఏకంగా మూడు దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను స్వీకరించిన ఆయన, తన పర్యటనను విజయవంతంగా ముగించుకుని భారత్‌కు తిరిగి వచ్చారు.ఈ పర్యటనలో భాగంగా బ్రెజిల్, నమీబియా, ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాలు తమ అత్యున్నత పౌర పురస్కారాలను ప్రధాని మోదీకి అందించి సత్కరించాయి. 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మోదీ విదేశీ ప్రభుత్వాల నుంచి అందుకున్న అంతర్జాతీయ పురస్కారాల సంఖ్య దీనితో 27కు చేరింది.మొత్తం 8 రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో ప్రధాని మోదీ ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాతో సహా ఐదు దేశాలను సందర్శించారు. గ్లోబల్ సౌత్‌లో భారతదేశ ప్రభావాన్ని పెంచడం, ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేయడం, ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యాలు.బ్రెజిల్‌లో జరిగిన 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న మోదీ.. ప్రపంచ ఆర్థిక పాలన, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై ఉన్నత స్థాయి చర్చలు జరిపారు. అలాగే, అర్జెంటీనాతో వాణిజ్యం, పెట్టుబడులు, వ్యవసాయం, రక్షణ రంగాల్లో సహకారంపై చర్చించగా.. ఘనా, నమీబియా దేశాల్లో మౌలిక వసతులు, విద్యా భాగస్వామ్యాలపై దృష్టి సారించారు. కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడ్డాయి.

## వాళ్లను భర్తీ చేయడం ఏఐ వల్ల కూడా కాదు: బిల్ గేట్స్

న్యూఢిల్లీ:కృత్రిమ మేధ (ఏఐ) రాకతో ఉద్యోగ భద్రతపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రోగ్రామింగ్ ఉద్యోగాలకు వచ్చే వందేళ్ల వరకు ఏఐ నుంచి ఎలాంటి ముప్పు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదని, కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుందని అభిప్రాయపడ్డారు.బిల్ గేట్స్ మాట్లాడుతూ,("ప్రోగ్రామింగ్‌లో డీబగ్గింగ్ వంటి కొన్ని బోరింగ్ పనుల్లో ఏఐ మనకు సాయం చేస్తుంది. అంతేగానీ, మన స్థానాన్ని పూర్తిగా భర్తీ చేయదు. క్లిష్టమైన సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు కనుగొనడమే ప్రోగ్రామింగ్‌లో అసలైన సవాలు. యంత్రాలు దానిని చేయలేవు. కోడింగ్‌కు విచక్షణ, ఊహాత్మక ఆలోచనా ధోరణి, పరిస్థితులకు తగ్గట్లు సర్దుబాటు కావడం వంటి లక్షణాలు అవసరం. ఈ సామర్థ్యాలు ఏఐలో లోపించాయి" అని వివరించారు. "

కోడింగ్ రాయడం అంటే కేవలం టైప్ చేయడం కాదని, దాని వెనుక లోతైన ఆలోచన, మానవ మేధస్సు ఉంటాయని ఆయన తెలిపారు.వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనాలపైనా బిల్ గేట్స్ స్పందించారు. 2030 నాటికి ఏఐ వల్ల ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలు పోయే అవకాశం ఉండగా, అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు కూడా సృష్టించబడతాయని ఫోరమ్ పేర్కొంది. ఈ విషయంపై గేట్స్ మాట్లాడుతూ, ఏఐతో ముప్పు పొంచి ఉందనే విషయంలో తనకూ కొంత ఆందోళన ఉందని అంగీకరించారు.

అయితే, కృత్రిమ మేధను తెలివిగా వినియోగించుకుంటే మన ఉత్పాదకత పెరగడమే కాకుండా, మరింత ఖాళీ సమయం కూడా లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలోనూ కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ వంటి రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువని ఆయన అంచనా వేసిన విషయం తెలిసిందే.

## విద్యతో పాటు వ్యక్తిత్వ వికాస కేంద్రాలుగా విద్యాలయాలు. మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



విద్యాలయాలు విద్యతోపాటు వ్యక్తిత్వ వికాస కేంద్రాలుగా పనిచేయాలని మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కరాటం రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సాధించే విజయాలపై దృష్టి పెట్టాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయులు పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమిష్టి కృషితో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉండాలంటే క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. మానసిక శారీరక ఆరోగ్యానికి విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని చెప్పారు. అంతర్జాలం తో సహా ఇతర సామాజిక మాధ్యమాలను అసరాగా చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకునేటప్పుడు మంచి చెడులను గ్రహించే మసలుకోవాలని అన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకమని, భవిష్యత్తును నిర్ణయించే క్రమంలో ఇంటర్మీడియట్ విద్య ప్రధాన భూమిక పోషిస్తుందని అన్నారు. నిర్ణయించుకున్న అత్యున్నత లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకుండా నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు ట్రోఫీలను బహూకరించారు. విద్యార్థి విద్యార్థినులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక అంశాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, ఎంపీపీ కారం శాంతి, వామిశెట్టి వెంకటేశ్వరరావు, కరాటం శ్రీకాంత్, కసుకుర్తి ఉమా, కళాశాల ప్రిన్సిపాల్ జి. కుసుమ సంజీవిని, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు



ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్ (2.0) ద్వారకాతిరుమల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వారకా తిరుమల యందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా తేదీ.10-07-2025 అనగా గురువారం నిర్వహించ తలపెట్టిన తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0) పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మత్తే మేరీత్రిపుర సరళవాణి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యార్థుల ప్రగతి ప్రదర్శనతో పాటు తల్లికి వందన సమర్పణ, తల్లిదండ్రులకు ఆటలపోటీలు నిర్వహించారు. అనంతరం స్కూల్ ప్రగతి నివేదిక సమర్పించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కల్పిస్తున్న తల్లికి వందనం, ఉచిత పాఠ్యపుస్తకాలు,ఎస్.ఆర్.కెవి. ఎమ్. కిట్లు, ఇతర మౌలిక సదుపాయాలు గురించి తెలియజేసారు .అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా మొగత దకల లక్ష్మీరమణి మాజీ జడ్పీటీసీ, సర్పంచ్ స్వర్ణలత ,రత్నాజీ , ఇతర గ్రామపెద్దలు,దాతలు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు,ఎస్.ఎమ్.సి. సభ్యులు,ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు రాణించాలి రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీట్ 2.0 పోరుమామిళ్ల రంగసముద్రం పంచాయతీలో స్థానిక గురుకుల పాఠశాలలో మరి వివిధ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించేందుకు సంవత్సరానికి తల్లికి వందనం అందివ్వడమే కాకుండా విద్యార్థులకు వసతులను ఏర్పాటు చేశారని విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నెలకు ఒకసారి నిర్వహించే పేరెంట్స్ మీటింగ్ లో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల స్థితిగతులను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలవకూరి రమేష్, పాపయ్య అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా పీర్ల పండుగ :సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



ముస్లిం సోదరులకు అత్యంత ప్రీతికరమైన పీర్ల మహోత్సవ పండుగను ఘనంగా నిర్వహించారు. గురువారం కలసపాడు మండలం ఎగువ రామాపురం, తంబళ్లపల్లి, చింతలపల్లి దర్గాకు సంబంధించిన ముస్లిం సోదరులు పీర్ల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పురవీధులలో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాల డప్పుమూతలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. పీర్లను గుమ్మటాల పల్లకిలో ఊరేగించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రలివచ్చారు. పీర్ల మహోత్సవ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయక సంఘటనలు జరగకుండా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, కలసపాడు ఎస్సై తిమోతి పర్యవేక్షణలో పోలీసులతోగట్టి బందోబస్తు నిర్వహించారు.

## పిల్లలు బంగారు భవిష్యత్ కోసం... బడివైపు ఒక అడుగు కార్యక్రమం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని రేఖపల్లి పంచాయితీ అన్నవరం గ్రామం ఎం పి పి ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు నాగమణి సమక్షంలో అన్న వరం ఎంపీపీ ఎస్ స్కూల్ చైర్మన్ బురక కన్నారావు, వైస్ చైర్మన్ గాలి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మెగా 2.0 ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యారుల తల్లిదండ్రులకు కలిపి ముఖాముఖి కార్యక్రమం తర్వాత తల్లులందరికీ వాళ్ల పిల్లలతో కాళ్లు కడిగి పాదాభివందనాలు చేస్తూ, తల్లులు తన కుమారులను, కుమార్తెలను దీవిస్తూ మీరు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలి మంచిగా చదవాలి, మంచి మార్కులు తేవాలి బుద్ధిగా ఉండాలి పై స్థాయికి ఎదగాలి పెద్దలను, గురువులను గౌరవించాలి అని వాళ్ల పిల్లలను ఆశీర్వదించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలు పోటీలు అనగా తల్లులకు కుర్చీ ఆట తండ్రులకు తాడు లాగే ఆట ఆడించడం జరిగింది. మొదటి బహుమతి రెండవ బహుమతి కలిపి గెలిసిన వారికి పాఠశాల ఉపాధ్యాయురాలు మరియు చైర్మన్, వైస్ చైర్మన్ చేతులు మీదుగా టిఫిన్ బాక్సులు ప్రైజులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సోడే సత్యనారాయణ, బురక మారయ్య, సోడే దుర్గయ్య, కొవ్వాసి లక్ష్మీ, కారం జానకి, కొవ్వాసి మంజుల రాణి, బురక విజయ, సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ సోడే రాము, హెల్త్ వర్కర్స్ ఉయిక నూతన, కట్టం రాధ, అంగన్వాడి టీచర్స్ మడకం శైలజ, బురక కృష్ణవేణి, కొవ్వాసి సీరమయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభకు మా ప్రభుత్వం అండగా ఉంది - మంత్రి సత్యకుమార్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం నియోజకవర్గంలోని గొట్లూరు గ్రామానికి చెందిన వేటూరి పోతులయ్య, వేటూరి ధనమ్మ దంపతుల కుమారుడు వి.పవన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సాయి కబడ్డీ ట్రైనింగ్ అకాడమీ, హైదరాబాద్ %-% గచ్చిబౌలికి ఎంపిక కావడం హర్షణీయమని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ధర్మవరంలోని ఎన్డీయే కార్యాలయంలో పవన్,కోచ్ పృథ్వీ లను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి మాట్లాడుతూ, ధర్మవరంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో కోచ్ పృథ్వీ పర్యవేక్షణలో గత మూడు సంవత్సరాలుగా కబడ్డీ శిక్షణ పొందుతూ రెండు సార్లు జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన పవన్, ఇప్పుడు అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణా కేంద్రమైన సాయి అకాడమీలో స్థానం సంపాదించడం గొప్ప గౌరవం. పవన్ లాంటి యువ ఛాంపియన్లు మన ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం. గోట్లూరు గ్రామం నుండి జాతీయ వేదిక వరకు పవన్ చేసిన ప్రయాణం కృషి క్రమ శిక్షణకు ప్రతీక ఇటువంటి యువ ప్రతిభావంతుల ఎదుగుదలకై మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అలాగే గ్రామీణ నేపథ్యానికి చెందిన యువతకు సరైన మార్గనిర్దేశం,శిక్షణ అందినపుడు వారు ప్రపంచస్థాయిలో రాణించగలరన్న దానికి పవన్ ఒక జీవంత ఉదాహరణ కోచ్ పృథ్వీ మార్గదర్శనం, పవన్ యొక్క పట్టుదల ఈ ఘనతకు కారణం అయ్యాయని పేర్కొన్నారు.

## నిమ్మలకుంట పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ దళవాయి చలపతిరావు నీ గౌరవపూర్వకంగా కలిసిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



తోలుబొమ్మల కళకు జీవం నింపిన నిమ్మలకుంట కళాకారుడు చలపతిరావు ను ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటిచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తోలుబొమ్మలాటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటాయని వారు స్పష్టం చేశారు. తోలుబొమ్మల కళకు నిజంగా చలపతిరావు జీవం నింపడం జరిగిందని,నేడు దేశ స్థాయిలో వారు గుర్తింపబడటం మన ధర్మవరానికే గర్వకారణం అని తెలిపారు.ఆయన జీవితంలో తోలుబొమ్మల కళను కాపాడేందుకు చేసిన సేవలను కొనియాడారు. నిమ్మలకుంట గ్రామాన్ని తోలుబొమ్మల గ్రామం గా గుర్తిస్తూ, చలపతిరావు ని గ్రామ సాంస్కృతిక ప్రతీకగా గుర్తించారు. దళవాయి చలపతిరావు అంతరిక్షాన్నే ఆకట్టుకునే కళ%-%అత్యంత ప్రాచీనమైన, అపురూపమైన తోలుబొమ్మలాటను సమర్పణతో ముందుకు తీసుకువచ్చిన మహోన్నత కళాకారుడు అని వారు కొనియాడారు.ఆయన జీవితంలో చాలామంది కళాకారులకు ప్రేరణగా నిలిచారు. చేతితో తయారుచేసే తోలుబొమ్మల తయారీ ప్రదర్శనలు నిర్వహించడం తదుపరి తరం కళాకారులకు శిక్షణ ఇవ్వడం తదితర రంగాలలో ఆయన చూపిన అంకితభావం అద్భుతమైంది అని తెలిపారు. దళవాయి చలపతిరావు ఒక కళాకారుడే కాదు %-% మన సంస్కృతికి వారసుడు, భవిష్యత్ తరాల కోసం సజీవంగా ఉంచే బ్రాండ్ అంబాసిడర్. ఆయన వంటి వారు మన మట్టికి గర్వకారణం ఈ కళను ప్రోత్సహించడం అలాంటి కళాకారులకు మద్దతు ఇవ్వడం మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కట్టుబాటు అని తెలిపారు. ప్రత్యేకంగా మంత్రివర్యులు హైలైట్ చేసిన అంశాలు నిమ్మలకుంట గ్రామాన్ని తోలుబొమ్మల గ్రామం గా గుర్తు చేస్తూ,దళవాయి ని గ్రామ సాంస్కృతిక ప్రతీకగా గుర్తింపు ప్రభుత్వ ప్రోత్సాహంతో సాంప్రదాయ కళలను కాపాడేందుకు కృషి చేస్తామన్న హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర,రూరల్ అధ్యక్షులు చంద్ర, గోనుగుంట్ల భూషణ,ఓబులేష్, నబి రసూల్, శ్యామ్ రావు, గిర్రాజు నగేష్, రాజారెడ్డి,రాజు, లక్ష్మీనారాయణ, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన దౌల్తాపురం గ్రామ సచివాలయం సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

ప్రజాభూమి , ఆలూరు ప్రతినిధి (చిప్పగిరి):



కర్నూలు జిల్లా,ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలం, దౌల్తాపురం గ్రామ సచివాలయ సిబ్బంది బదిలీపై వెళుతుండడంతో దౌల్తాపురం, నంచర్ల గ్రామానికి చెందిన పలువురు, ఆయా గ్రామస్తులు గురువారం వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నంచర్ల మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పత్తికొండ కృష్ణవేణి భర్త, నంచర్ల గ్రామ టిడిపి నాయకులు పత్తికొండ సంజీవరాయుడు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు అయినప్పటి నుండి ఈ ఐదేళ్ల కాలంలో సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ దౌల్తాపురం సచివాలయ పరిధిలోని దౌల్తాపురం, నంచర్ల గ్రామాల కు చెందిన అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు, వారికి ఎదురైన వివిధ సమస్యలను పరిష్కరించడంలోనూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా లబ్ధిదారులకు అందజేయడంలో ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో వ్యవహరించి అంకితభావంతో తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించారని కొనియాడారు. ఐదేళ్ల కాలంలో సచివాలయ సిబ్బంది అందరూ రెండు గ్రామాల ప్రజల ఆదరణను చూరగొన్నా రన్నారు. తమలో ఒకరిగా మెలిగిన సచివాలయ సిబ్బంది ఇతర ప్రాంతానికి బదిలీ కావడం విచారంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి కావడం ఆనవాయితీ అన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది అందరికీ శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఎం. శ్రీకాంత్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కె. సాయి అపర్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.భారతి, మహిళా పోలీసు పి. గౌరీశ్వరీ దేవి, గ్రామ ఉద్యాన శాఖ సహాయకులు ఎం. అష్రఫ్ బాష, సర్వే అసిస్టెంట్ డి. రజియా, ఏఎన్ఎం ఎస్. రాజ్య లక్ష్మి, శేకన్న(దౌల్తాపురం), శివ, గోపి (నంచర్ల) తదితరులు పాల్గొన్నారు.

## దైవ ఆశీస్సులు లేనిదే ఏ కార్యము విజయవంతం కాదు

### మంత్రి సత్య కుమార్ యాదవ్, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



దైవ ఆశీస్సులు లేనిదే ఏ కార్యం కూడా విజయవంతం కాదు అని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు గురు పూర్ణిమ వేడుకల్లో భాగంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో గల సాయిబాబా ఆలయంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. తొలత ఆలయ కమిటీ ఇరువురికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి వారి పేరిటన ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అక్కడ క్యూ వయసులో ఉన్న భక్తాదులను ఆప్యాయంగా వారు పలకరించడం జరిగింది.తదుపరి శిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ అధ్యక్షులు వీరనారాయణ ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి కార్యదర్శి రామలింగయ్య ఉప కార్యదర్శి రాయుడు కోశాధికారి సూర్యనారాయణ డైరెక్టర్ సూర్య ప్రకాష్ లు వారి పేరిటన అర్చనలు చేయించి,తదుపరి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ విశేషాలను వారికి తెలియజేశారు. గురు పౌర్ణమి విశిష్టతను అర్చకులు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని అన్నదానమును స్వయంగా వడ్డన చేశారు.తదుపరి సత్య కుమార్ యాదవ్,పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ,కొన్ని సంవత్సరాలుగా శిరిడి సాయిబాబా సేవా సమితి ధర్మవరం వారు చేస్తున్న వివిధ సేవలను వారు కొనియాడుతూ, మా వంతు సహాయ సహకారాలు భవిష్యత్తులో ఎల్లప్పుడూ ఉంటాయని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి,బిజెపి నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ కలయిక

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ శాసన సభ్యులు గణబాబు ఆయన చదువుకున్న పాఠశాలపై అభిమానంతో గోపాలపట్నం పాఠశాలలు యందు ఉదయం గం .9.00 ల నుండి మధ్యాహ్నం గం. 2.00 వరకు స్కూల్ లో జరుగు వివిధ కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులు తో స్కూల్ సిబ్బంది ఏర్పాటు చేసిన గేమ్స్ ను ప్రారంభించారు.స్కూల్ లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ పలు ప్రసంగలు , నుత్యాలుతో అలరించారు. ఈ సందర్భంగా గణబాబు విద్యార్థులను అభినందించిలి , విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తోకలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది , స్కూల్ కమిటీ , కూటమి నేతలు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా ప్రభుత్వం పనిచేస్తుంది.

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మల్లేపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్య కమిటీ చైర్మన్ కంచర్ల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేను చైర్మన్ గా ఉన్నంతకాలం పాఠశాలకు ఎనలేని కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రత్యేక పరిశీలకులుగా ఎంపీడీవో కర్రి చంద్ర రావు పాల్గొన్నారు.విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సంస్కృతి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కే హెచ్ నాయక్,వెంకటరెడ్డి, హెచ్ఎం అన్నపూర్ణ, పోతుల మోహన్ రావు, అడబాల భాస్కరరావు, బలిరెడ్డి గంగరాజు, సొసైటీ చైర్మన్ దిడ్డి వెంకట్రాజు, అడబాల ఆంజనేయులు,తెలగ రెడ్డి భాస్కరరావు, ప్రకాష్,కాటేపల్లి భద్రం, సింగులూరి రామ దీపు, కొల్లి త్రిమూర్తులు,చింతపల్లి వీరభద్రం, కార్యదర్శి కట్ట చంద్రశేఖర్, కూటమి నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విఆర్ పురం మండలంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని విఆర్ పురం, బీసీ కాలనీ, వడ్డీగూడెం, రేఖపల్లి గ్రామాల్లో ఉన్న సాయి బాబా ఆలయాల వద్ద గురువారం గురు పౌర్ణమి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు వేకువ జామునే పవిత్ర స్నాలలు చేసి, కొత్త బట్టలు ధరించి, సాయి బాబా ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే సాయంత్రం వడ్డీగూడెం, విఆర్ పురం గ్రామాల వద్ద సాయి బాబా ప్రతిమల ను పల్లకిలో ఉంచి సాయి బాబా నామ స్మరణ భజనలు చేస్తూ గ్రామంలో ఊరేగింపు చేస్తూ భక్తులకు దర్శనం అందించి తీర్థ ప్రసాదాలను అందించారు. అదేవిధంగా బీసీ కానీ సాయి బాబా ఆలయం వద్ద రాత్రి అన్న సమారాధన నిర్వహించారు.

## కొవ్వలి గ్రామం మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్'లో ముఖ్య అతిథి గా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



దెందులూరు మండలంలోని కొవ్వలి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఈ రోజు నిర్వహించిన 'మెగా పేరెంట్స్–టీచర్స్ మీట్' కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, తల్లి తండ్రులు మరియు ఉపాధ్యాయులు జిల్లా ఎస్పీ కి ఘనంగా స్వాగతం పలికారు. ఎస్పీ కి పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలియజేయడంతో పాటు విద్యార్థులు దేశ భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలతో ఆతిథ్యాన్ని వినూత్నంగా ప్రకటించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి అమ్మ లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేసినారు, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలోకి అడుగుపెట్టిన వెంటనే వారు చదువుకున్న రోజులను గుర్తు తెచ్చుకున్నారు, వారి తండ్రి కూడా ఉపాధ్యాయులే అని, వారు చదువుకునే రోజుల్లో ఇంత పెద్ద ప్లేగ్రౌండ్ కంప్యూటర్లు సైన్స్ ల్యాబ్లు ఉండాలని ఆకాంక్షించే వారిని సమాజంలో ప్రతి ఒక్కరు ఎదుగుట కు కాకుండా ఎదుటివారికి సహాయం చేయాలని మంచి దృక్పథం కలిగినటువంటి వారు ఎంతోమంది ఈ కొవ్వలి గ్రామంలో ఉన్నారని, పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం. పాఠశాలలు కేవలం విద్య బోధనకే కాకుండా, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కేంద్రం ఉండాలి అని అన్నారు.అలాగే విద్యార్థులు సైబర్ భద్రత, శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై కూడా అవగాహన కలిగి ఉండాలని, తల్లి దండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తపన చౌదరి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతిలో మహెూన్నత స్థానం గురువు దే

ప్రజా భూమి, జీలుగుమిల్లి



భారతీయ సంస్కృతిలో మహెూన్నత స్థానం " గురువు" దేనని,, వేద పురాణాలను సంకలితం చేసి, ధార్మిక జీవన విధానాన్ని అందించిన మహర్షి. వేదవ్యాసుడు ప్రాతః స్మరణీయులని.. వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అన్నారు. నేడు వంకవర్ కూడా వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు.. జగద్గురు వేదవ్యాస మహర్షి జయంతోత్సవం సందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మాట్లాడినారు. విద్యార్థులలో మానసిక,, వ్యక్తిత్వ వికాసానికి.. పాటుపడుతూ, సమాజానికి దశ,ది శ నిర్దేశించే మార్గదర్శకులు గా నేటి గురువులు.. గౌరవింపబడాలని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు అన్నారు. ఈ కార్యక్రమంలో వి కామేశ్వరి, యు శివశంకర్, వెల్ల మనోహర్ రెడ్డి, వి అమల, పే రం మహేష్, ఎస్ భారతి దేవి మరియువిద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే గురువుల యొక్క విశిష్టత గురించి గేయం పాడి.. అలరించారు. గురువులందరికి కూడా విద్యార్థులు పాదాభివందనం చేసి గౌరవించారు.

## విద్యార్థులకు క్రీడలు, ఆహ్లాదకర వాతావరణం అవసరం.
### మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.




విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు, ఆహ్లాదకర వాతావరణం ఎంతో అవసరమని మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిసిసిబి చైర్మన్, ఈ పాఠశాల పూర్వ విద్యార్థి కరాటం రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో ఆరోగ్యవంతంగా, మంచి అలవాట్లను కలిగి ఉండాలని హితవు పలికారు. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కె.మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులది కూడా కీలకపాత్రగా గ్రహించాలన్నారు. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఇంటర్మీడియట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రైతు సంఘం నాయకుడు కరాటం వెంకట రెడ్డి నాయుడు ఆర్థిక సహాయంతో నగదు బహుమతులను అందించి, సత్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పలు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించే విద్యార్థుల తల్లిదండ్రులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, ఎంపీపీ కారం శాంతి, పూర్వ విద్యార్థులు కరాటం ఉమా, నల్లూరి కృష్ణమోహన్ , కరాటం శ్రీకాంత్, వామిశెట్టి వెంకటేశ్వరరావు, రవీంద్ర, తహసిల్దార్ టి వి.చలపతిరావు, ఎంపీడీవో కె.జ్యోతి, ఎం ఈ ఓ లు టి.బాబురావు, నరేంద్ర రాయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో విప్లవాత్మకమైన మార్పులు
### - విద్యాశాఖ మంత్రి లోకేష్ సరికొత్త ఆలోచనలతోనే సాధ్యం
### - టిడిపి అధ్యక్షుడు అమరవరపు అశోక్

ప్రజాభూమి, వేలేరుపాడు



విద్య లో విప్లవ ఆత్మక మార్పులు తెచ్చి భావితరాలకు బంగారు బాట వేసే దిశగా మన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్నారని తెలుగుదేశం మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ పేర్కొన్నారు. గురువారం స్థానికప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ లో మెగా పేరెంట్స్ మీటింగు లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ పాల్గొని, విద్యార్థుల్ని, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యావంతుడైన లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఉండడం ప్రతి కుటుంబంలో విద్యార్థులు వెలుగులు నింపడమేనని విద్యార్థులు, తల్లిదండ్రుల ఆలోచనలను వారి మనోభావాలకు అనుగుణంగా పాఠశాలలను తీర్చిదిద్దే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలకు మన కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండవసారి పేరెంట్స్ టీచర్స్ మెగా మీట్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.ఈ ఏడాది కాలంలో పాఠశాలల్లో జరిగిన అభివృద్ధి, మార్పులు విద్యార్థుల లలో సరికొత్త ఆలోచనలు తెలుసుకునే ప్రయత్నమే ఈ కార్యక్రమం అన్నారు. విద్యను అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుటే తల్లికి వందనం కార్యక్రమం ద్వారా వారి అకౌంట్లో ఒక్కొక్కరికి 13 వేల చొప్పున ఇచ్చిన మాట ప్రకారం మన కూటమి ప్రభుత్వం జమ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల చైర్మన్ బేతి శ్రీను, టిడిపి ఉపాధ్యక్షుడు కురిమెళ్ళ సుధాకర్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ శాఖమూరి సంజీవులు, కొమ్మన వెంకటేశ్వరరావు, కరటూరి రాధాకృష్ణ, కుకునూరు రాంబాబు, సత్తిబాబు, చిట్టిపోతుల పోసి, అర్జ రాజు బిజెపి మండల అధ్యక్షుడు ఓలేటి అనిల్ కుమార్, జనసేన సోషల్ మీడియా ఇన్చార్జ్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సౌకర్యార్థం ఇన్వర్టర్ ను బహుకరించిన బడిగంటి వారు

ప్రజాభూమి, వేలేరుపాడు



మండలంలోని భూదేవిపేట గ్రామంలో గల కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థినుల సౌకర్యార్థం 22 వేల రూపాయల విలువ గల ఇన్వర్టర్ ను అదే గ్రామానికి చెందిన బడిగంటల వెంకటేశ్వరరావు , గంగారావు, కృష్ణ లు వారి తండ్రిగారైన లక్ష్మణ్ రావు జ్ఞాపకార్థం గురువారం బహుకరించారు. తరచూ సంభవిస్తున్న విద్యుత్ వెతలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్న విషయం తెలుసుకున్న బడిగంటి వారు వారి సౌకర్యార్థం వారి తండ్రి జ్ఞాపకార్థం బహుకరించినట్లు తెలిపారు. దీనితో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు బడిగంటి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పండుగ వాతావరణంలో ఉత్సాహపూరితంగా ప్రారంభమైన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు

**దెందులూరు ఎలిమెంటరీ, జెడ్ పి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ప్రతీ తరగతి గదికి వెళ్ళి విద్యార్థినులతో మమేకమై వారి విద్యాప్రగతిని తెలుసుకున్న కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



పిల్లలకు ఉజ్వల భవిష్యత్ కల్పించడంలో ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు బాగస్వామ్యం ఎంతో ప్రధానమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. దెందులూరు లోని ఎలిమెంటరీ, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రతీ తరగతి గదులను సందర్శించి ప్రతీ బెంచ్ దగ్గరకు వెళ్ళి ఎంతో ఆప్యాయతతో విద్యార్థినులతో కరచాలనం చేస్తూ, వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు. దానితో పాటు వారి చదువు పట్ల వారి తల్లిదండ్రులతో కలిసి ఆరా తీశారు. కలెక్టర్ దత్తత తీసుకున్న పిల్లలతోపాటు మిగిలిన విద్యార్థినులకు అందచేసిన సమగ్ర విద్యాప్రగతి పత్రాల హెూలిస్టిక్ కార్డులను పరిశీలించి వారి విద్యాప్రగతి తీరును పరిశీలించారు. ఇంకా మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కష్టపడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఈఏడాది ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల్లో కూడా పిటిఎం కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జిల్లావ్యాప్తంగా 2,368 ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు, 140 జూనియర్ కళాశాలల్లో విజయవంతంగా పిటిఎం కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ ఏడాది తల్లికి వందనం పేరిట ప్రతి పాఠశాలలో మొక్కలు నాటి ఆయా విద్యార్థులకు సంరక్షణ బాధ్యత అప్పగించడం జరిగిందని, అందులో భాగంగా వారికి గ్రీన్ పాస్ పోర్టులు అందిస్తున్నట్లు చెప్పారు.

### పిల్లలతో మమేకమైన కలెక్టర్

పాఠశాలలో పిల్లలతో కలెక్టర్ మమేకమై వారు ప్రదర్శించిన ఆట పాటలను చూసి మురిసిపోయారు. విద్యావిధానం పై తల్లిదండ్రులు తగు సలహాలు, సూచనలు నిర్భయంగా తెలియచేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతీ ఒక్కరికి ఒక మధుర స్మృతిగా మిగలాలన్నారు. విద్యార్థినులతో సెల్ఫీలు తీసుకుని వారిలో ఆనందాన్ని నింపారు. అనంతరం గతం ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిని పలు విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంట విద్యాకమిటీ చైర్మన్లు వి. సుబ్బలక్ష్మి, ఇనుముల ఈశ్వర్, ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, డిఇవో ఎం. వెంకట లక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు పాకలపాటి శ్రీదేవి, పి. శారదాంబ,ఎంఇఓ ఎ.వి. ఎన్.వి. ప్రసాద్,డిప్యూటీ తహశీల్దారు ఎ. శ్రీనివాసరావు, డిసిపివో సిహెచ్. సూర్య చక్రవేణి, సి డి పి వో విజయలక్ష్మి, పలువురు విద్యార్థినుల తల్లిదండ్రులు, పలువురు ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చేతిలోనే ఉంది :డీఎస్పీ - రవిచంద్ర

ప్రజాభూమి, జంగారెడ్డిగూడెం




పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల చేతిలోనే ఉందని జంగారెడ్డిగూడెం డి.ఎస్.పి యు రవిచంద్ర అన్నారు.ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీనివాసపురం నందు మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశము 2.0 ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు హాజరైనారు. తల్లిదండ్రులు, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఎలికే ప్రసాదరావు, ఎలికే తాతారావు గ్రామస్తులు, అధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఈ గంగాదేవి మాట్లాడుతూ పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించినారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేతిలో ఉందని తెలిపినారు. డిఎస్పి శ్రీ రవిచంద్ర మాట్లాడుతూ పిల్లలు మంచి క్రమశిక్షణతో మంచి అలవాటులతో, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చక్కగా చదివినట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుంది చెడు అలవాట్లకు చెడు స్నేహాలకు, చెడు మార్గాలకు దూరంగా ఉండాలని, మంచి సమాజం ఏర్పాటుకు, మంచి పౌరులుగా ఎదిగే అవకాశం పాఠశాలలో గురువులు నేర్పుతారు కాబట్టి తల్లిదండ్రులను గురువులను గౌరవించిన వారు మంచి పౌరులుగా వస్తారని ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమం నందు విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సత్కారము చేసినారు. తల్లిదండ్రుల, విద్యార్థులకు కలిసి ఫోటో షూట్ నిర్వహించడం జరిగింది.తల్లిదండ్రులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ఇచ్చారు. అనంతరము తల్లిదండ్రులకు, అందరికీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనము అందించినారు.

## రామానగర్ జెడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్..

**- ముఖ్య అతిథిగా హాజరైన జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు..**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ఏలూరు నియోజకవర్గంలోని రామానగర్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విద్యా ప్రమాణాలు, పిల్లల నైతిక స్థితి, హాజరు శాతం, చదువుల పురోగతి, మౌలిక వనరుల కొరతలపై తల్లిదండ్రుల అభిప్రాయాలను రెడ్డి అప్పల నాయుడు శ్రద్ధగా విన్నారు. ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా చర్చించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. అంతేకాక, విద్యార్థుల మధ్య నిర్వహించిన పోటీల్లో విజేతలకు స్వయంగా బహుమతులు అందజేశారు. 2024%-%25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను మెమెంటోలు, నగదు బహుమతులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విద్యార్థి దశ నుండే మంచిని అలవర్చుకోవడం ఎంతో అవసరం. కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాల బలోపేతానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. సమాజ నిర్మాణంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ వంటి కార్యక్రమాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి బలమైన వేదికలుగా నిలుస్తున్నాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలభాస్కర్, ఉపాధ్యాయులు శివాజీ, శామ్యూల్, సుబ్రహ్మణ్యం, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్, జనసేన నగర కార్యదర్శి కందుకూరి ఈశ్వర్ రావు, కూటమి నాయకులు రామకృష్ణ, బాబీ, గంగాధర్ రావు, సతీష్, రాంబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు. అన్ని వర్గాల జనసేన %-% టీడీపీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఎల్ టి ఆర్ భూములు తక్షణమే గిరిజనులుల కు ఇవ్వాలి

**పోలవరం శాసనసభ్యులు పైన వచ్చిన అభియోగాలను నిరూపించుకోవాలి :28 నుండి ఎల్ టి ఆర్ భూముల్లోకి గిరిజనులు**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి- శ్రీనివాసరావు**

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలోని ఎల్ టి ఆర్ భూములను గిరిజనులకు సాగులోనికి ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జీలుగుమిల్లి మండలంలోని పి అంకంపాలెం గ్రామంలో ఎల్ టి ఆర్ భూములను ఆయన పరిశీలన చేశారు. స్థానిక శాసనసభ్యులు పై అనేక అభియోగాలు వచ్చాయని వాటన్నిటిని ఆయన నిరూపించుకోవాలని ఆయన కోరారు. సుమారు వెయ్యి ఎకరాలు పైబడి మిగులు భూములు ఆయన ద్వారా ఆయన వర్గీయులు కౌలుకి ఇస్తున్నారని, తమ పర్యటనలో వెల్లడైందని అన్నారు. నిర్వాసితుల కోసం మరో ఐదు వేల ఎకరాలు గ్రామాలలో జల్లిడు పడుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతల భూములు ఎట్లా కొనుగోలు చేస్తారని, ఎల్ టి ఆర్ భూములు, డిఫారం పట్టా భూములు, కొండ పోరంబోకు భూములు, వాగు పోరంబోకు భూములు, మేజర్ మైనర్ ఇరిగేషన్ కి సంబంధించిన భూములను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఈ గవర్నర్, కంప్యూటవీకరణ, జవాబుదారుతనం అంటూ పుంకాలుగా ఊదరు కొడతమే తప్ప ప్రజాక్షేత్రంలో శూన్యం అని ఆరోపించారు. మిగిలిన భూములను స్థానిక శాసనసభ్యులు నాయకత్వం వహించి గిరిజల్లుకు పంచ్ ఇవ్వాలని ఆయన అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అది చేస్తాను ఇది చేస్తానంటూ ప్రగల్బాలు పలకడమే తప్ప కార్యచరణ శూన్యము అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాల పైన, ప్రశ్నించే వారి పైన, దాడులు చేస్తున్నారని, విలేకరుల పైన కూడా దాడులు చేస్తూ, ఎస్టీ కేసులు బనాయించడం తగదని హేతువు పలికారు. ఇంత జరుగుతున్న ఇన్చార్జి మంత్రి కానీ, జిల్లా కలెక్టర్ కానీ సీమైనా కొట్టినట్లు లేదని ఆయన హేళన చేశారు. వాటిలో మాకు సంబంధం లేదంటూ ఇరువురు తప్పించుకుంటున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఈ జిల్లాలో ఇన్చార్జి మంత్రి కూడా జనసేన మంత్రిని, పోలవరం శాసనసభ్యులు కూడా జనసేన, పవన్ కళ్యాణ్ ఈ జిల్లాపై దృష్టి పెట్టి గిరిజనులను ఆదుకోవాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో ఈనెల 28వ తేదీ నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మిగులు భూములను స్వాధీనం చేసుకుంటామని ఆయన అన్నారు.

## విద్యకు మద్దతు - భవిష్యత్తుకు బలమైన పునాది"

**మెగా పిటీఎం 2.0 - కామవరపుకోట మండలం, జడ్పీహెచ్ఎస్ పాఠశాల**

ప్రజా భూమి, కామవరపుకోట



కూటమి ప్రభుత్వం విద్యుత్ ప్రాధాన్యతిస్తుందని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ అన్నారు.కామవరపుకోట మండలంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో జరిగిన మెగా పిటీఎం 2.0 కార్యక్రమం అద్భుత విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఒకే వేదికపైకి వచ్చి విద్యాభివృద్ధిపై చర్చించడమే కాకుండా, శాశ్వత మార్గాలను అన్వేషించే గొప్ప ప్రయోగంగా ఈ సమావేశం నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, విద్యార్థుల భవిష్యత్తు బాగుం డాలంటే విద్యపై కుటుంబ సభ్యుల భాగస్వామ్యం అత్యవసరమని స్పష్టం చేశారు. ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారిలో అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించారు.ఘనంగా పూలకుచ్చాలతో ఆహ్వానించిన కామవరపుకోట మండల టీడీపీ అధ్యక్షులు శ్రీ ఏలూరి హరిరామకృష్ణ (హరిబాబు) , విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వ సహకారం, మరియు రాజకీయ నాయకుల నడక ఎంతో కీలకమని చెప్పారు.కోనేరు వెంకట సుబ్బారావు , ఘంటా సుధీర్ బాబు, నెక్కలపు సూర్యనారాయణ రావు డాన్ దివాకర్ బొబ్బిలి – ఎస్ఎంసి చైర్మన్మద్దిపోటి నాగలింగేశ్వరరావు,నూతి రాటాలు, హరిచంద్ర ప్రసాద్, శాన్ భాషా,పాకలపాటి ధర్మారావు,జాలపర్తి రాంబాబు, మద్దిపోటి గోపాల్, మల్లెల్లి కాంతారావు, గోధుమ మధు, చింతపల్లి నాగు, రాజేష్, అలాగే పలువురు పార్టీ నాయకులు, బూత్ ఇన్చార్జీలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రత్తిపాడు కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ఆదేశాల మేరకు

## మధ్యవర్తిత్వం యొక్క ప్రయోజనాలు గురించి అవగాహన సదస్సు

### జూనియర్ సివిల్ జడ్జ్ లంక గోపీనాథ్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మధ్య వర్తిత్వము పై ప్రత్తిపాడు కోర్టు ఆవరణలో గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి లంక గోపీనాథ్ మాట్లాడతూ మధ్య వర్తిత్వం యొక్క ప్రయోజనాలు వివరించారు.సమయం ఆదా, తక్కువ ఖర్చుతో కూడినది, గోప్యత,అనుకూల మైనది గా ఉంటుందని ఇరు వర్గాలు మధ్య అవాంతరాలు తొలగించు కొనవచ్చు అంటూ ఆయన అవగాహన కల్పించారు. మాటలు లేని పరిస్థితి తొలగి మనస్సు లోని భావన తెలియ జేసె అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వంతమైన సంభాషణలుకు జడ్జ్ గోపీనాథ్ వివరించారు. పరస్పర గౌరవం కాలయాపన లేని వివాద పరిష్కారం సువర్ణ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పానెల్ అడ్వకేట్ బుగత శివన్నారాయణ కుసుమంచి సూర్యప్రకాష్ అవసరాల దేవి ఆకాశపు నాగమల్లేశ్వరరావు మీడియేటర్స్ఆడారి సుగుణ రమణం వీర వెంకట రావుపారా లీగల్ వాలంటీర్స్ నాగ దుర్గప్రత్తిపాడు బార్ అడ్వకేట్ ప్రత్తిపాడు కోర్టు సూపరింటెంట్ మరియు స్టాఫ్ మెంబర్స్ కక్షి దారులు పాల్గొన్నారు

## ప్రమాద బాధితులకు జనసైనికులు అండ

### బండారు శ్రీనివాస్ చేతులమీదుగా ఆర్థిక సాయం.

ప్రజా భూమి ఆత్రేయపురం



ప్రమాదంలో గాయపడి ఆర్థిక ఇబ్బందులతో ఉన్న జన సైనికుడుకి తాము అండగా నిలుస్తామని జనసైనికులు భారీ ఆర్థిక సాయం అందించిన సంఘటన కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం మెర్లపాలెం లో చోటు చేసుకుంది. మెర్లపాలెం గ్రామానికి చెందిన రంకిరెడ్డి దుర్గాప్రసాద్ తన వృత్తి పనిమీద వెళుతుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదంలో దుర్గ ప్రసాద్ తీవ్ర గా యం కావడంతో వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించి జన సైనికులు మరియు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ల సహకారంతో 1,90,500 రూపాయలు భారీ ఆర్థిక సాయం దుర్గాప్రసాద్ కు అందజేశారు. దుర్గాప్రసాద్ ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఈ మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాము, ఎంపిటిసి వీరబాబు, జనసేన పార్టీ మండల కన్వీనర్ చేకూరి కృష్ణంరాజు, జనసేన పార్టీ నాయకులు సూరపురెడ్డి సత్య, సలాది జయప్రకాశ్ నారాయణ(జేపి), పుత్ర సాయిరాం, మెర్ల నాగేశ్వరరావు, బద్దెల గురవయ్య, నామాల ఏసు, బద్దెల నాగన్న, బాలు, సత్య, అశోక్ కుమార్, పాల్రాజు, సంజు, గోప మనోహర్, గోప తరుణ్, లోవరాజు, ప్రకాష్ పలువురు వీర మహిళలు చుట్టు గుల్ల వరలక్ష్మి, నేతునూరి సుందరి, పాల్గొన్నారు.

## సంపూర్ణమైన వికాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం పేరెంట్స్ డే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది

### ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





సంపూర్ణమైన వికాసం కోసం పేరెంట్స్ డే ని అత్యంత వైభవంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం అని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి అన్నారు. గురువారం ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన పేరెంట్స్ డే కార్యక్రమానికి ఎంపీపీ నరసింహమూర్తితో పాటు ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య ఆ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శిడగం గాంధీ వైస్ చైర్మన్లు ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు రూపకల్పనాల్లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ముఖ్యపాత్ర పోషిస్తారు అన్నారు. నేటి బాలల లే రేపటి పౌరులని అలాగే భవిష్యత్ కి విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలో అవుతారని వారన్నారు. సంపూర్ణమైనటువంటి ఆలోచనలతో విద్యార్థులు తమ మనోవికాశాన్ని గుర్తి ఎరిగి భవిష్యత్తు కి బంగారు బాట వేసుకోవాలన్నారు. నేటితరం విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలతో ఎన్నో అద్భుతాలను సృష్టిస్తున్నారని వారి మనోభావాలకు ఊతముగా ఉపాధ్యాయులు వారికి సహకరించాలని నాయకులు పేర్కొన్నారు. అలాగే తమ బిడ్డల భవిష్యత్తును బ్యారేజ్ వేసుకుంటూ వారికి అన్ని విధాల సహాయ సహకారాలను తల్లిదండ్రులు అందించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక భారతీయ సంస్కృతి పట్ల సాంప్రదాయాల పట్ల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా బాధ్యత తీసుకొని విద్యార్థుల లో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ఆ విధంగా తోడ్పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు అంతేకాక తల్లిదండ్రులతో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నృత్యాలతో పాటు ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది.

## ధర్మవరం సొసైటీ అధ్యక్షుడిగా భాద్యతలు చేపట్టిన దాసం శేషారావు

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ అధ్యక్షుడిగా దాసం శేషారావు,సభ్యులుగా చీపితి అప్పలరాజు,పంపనబోయిన తాతాజీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దాసం శేషారావు మాట్లాడుతూ పరపతి సంఘ కార్యకలాపాలను పారదర్శకంగా,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు.రైతులకు తక్కువ వడ్డీపై రుణాల అందుబాటు,వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ,మార్కెటింగ్ సహకారం,సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన పెంపు వంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.ఈ అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి,నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీకి,జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబుకి,ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్ కి మరియు ఇతర పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.పలువురు నేతలు పూలమాలలతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.దాసం శేషారావు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శిగా పని చేశారు.జనసేన పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన ఆయనకు సొసైటీ అధ్యక్షుడు పదవులు లభించడంతో జనసేన నాయకులు,కార్యకర్తలు, కూటమి శ్రేణులతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొల్లు కొండబాబు,దాట్ల అప్పన్నబాబు,ఊటా వీరబాబు పుణ్యమంతుల శ్రీను,తూపాటి నూకరాజు,అమరాది శేషారావు,సిద్ధపురెడ్డి గణేష్,సంఘ సభ్యులు,రైతు సంఘాల ప్రతినిధులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.





## కాళ్లు అరిగిపోయిన వృద్ధాప్యం మీదనున్న కనుకరించని యూనియన్ బ్యాంక్ సిబ్బంది

### ఏలేశ్వరం లోని జాతీయ బ్యాంక్ ల సిబ్బంది తమ వైఖరి మార్చుకోండి

### ప్రజలు, వృద్ధులు,ప్రజల వినియోగదారుల ఇబ్బందులు గ్రహించలేరా.....?

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






వరుసగా వారం రోజులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్కి తిరిగిన తప్పని తిప్పలు అంటూ ఓ వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన సంబంధించి వివరాలు ఎలా ఉన్నాయి. గురువారం ఆ దంపతులు స్థానిక మీడియాతో మాట్లాడుతూఏలేశ్వరం యూనియన్ బ్యాంక్ లో కొత్త గా అకౌంట్ కావాలంటే కాళ్లు అరేగేలా తిరిగిన ఫలితం లేకపోయిందని ఒక వృద్ధా దంపతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు బ్యాంకు ఖాతా తెలిస్తే ప్రభుత్వం నుండి అలాగే తమ బంధువుల నుండి బ్యాంకులో తమ ఖాతాలో డబ్బులు పడతాయని ఉద్దేశంతో ఏలేశ్వరంలోని గతంలో ఆంధ్రాబ్యాంక్ ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ గా మారిన బ్యాంకుకు కాళ్లు అరిగిపోయే విధంగా తిరిగిన బ్యాంకులో ఉన్న సిబ్బంది కనీసం కనుకరించలేదని వారు వాపోయారు. రికమండేషన్ తో బ్యాంక్ ఎంప్లాయ్ కి ఫోన్ చేస్తే పది నిమిషాల్లో ఖాతాను ఓపెన్ చేస్తున్నారని తమకు ఎవరూ లేరని ఈ పరిస్థితుల్లో కొత్త ఖాతాను తెరిచేందుకు గతం వారం రోజుల నుండి బ్యాంకు వస్తున్న ఏ ఒక్క అధికారి స్పందించలేదని వారు ఆరోపించారు. అయితే ఇదేమి న్యాయమని బ్యాంకు అధికారులను ప్రశ్నిస్తే ఎగ్రస్టాలు మాట్లాడకు బయటికి వెళ్లి మాట్లాడు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆ దంపతుల ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం రోజున బ్యాంకు కి తమ వివరాలతో కూడిన కాగితాలు బ్యాంకు లో పనిచేస్తున్న ఒక అధికారికి ఇస్తే ఆయన రాలేదు సెలవు అంటూ తమను బయటకు పంపారని వారు ఆరోపించారు. అంతేగాక మూడు రోజుల నుంచి కాళ్లు అరిగేలా తిరిగిన ఫలితం శూన్యం గా ఉందని వారు నిరసించిపోయిన మనసుతో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ బ్యాంకు లోని అధికారులకు రాజకీయ నాయకులతో కానీ లేక మరియే ఇతర పరిచయస్తులతో గాని బ్యాంక్ ఎంప్లాయ్ కి ఫోన్ వస్తే సెకండ్ లో పని పూర్తి చేసేస్తున్నారని వారన్నారుఅందరికీ ఒకే విధంగా న్యాయం చేయండి మహాప్రభు అంటున్న వృద్ధ దంపతులు బ్యాంక్ అధికారులకి ఈ సందర్భంగా తమ మొర ఆలకించండి అంటూ తమకు నూతనంగా బ్యాంకులో ఖాతా తెరవాలని చేతులెత్తి నమస్కరిస్తూ విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ఏలేశ్వరంలోని జాతీయ బ్యాంకులు ప్రవేట్ బ్యాంకుల యజమానులు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్న వినియోగదారులకు న్యాయం చేయాలని అంతే కాకుండా ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఉన్న కమర్షియల్ బ్యాంక్స్ వినియోగదారులతో మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని లేనిపక్షంలో వారిపై ఉన్న ఉన్నతాధికారులతో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అబుడ్స్ మేన్ కి జిల్లా ఉన్నతాధికారులకు రాష్ట్ర వినియోగదారుల సేవా సంఘాలకు హైకోర్టు వారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని బ్యాంకుల వినియోగదారులు సూచించారు. ఇప్పటికైనా బ్యాంకులకు వినియోగదారుడే దేవుడనే మహాత్మా గాంధీ సూచనలతో బ్యాంకుల అభివృద్ధికి వినియోదారని శ్రేయస్సును అర్థం చేసుకొని సహకరించాలని వినియోగదారులు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మెగా పిటిఎం ముఖ్యమైన చక్కని వేదిక....

### కిర్లంపూడి హై స్కూల్లో జరిగిన మెగా పిటిఎం 2.0 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి కిర్లంపూడి



విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మెగా పీటీఎం ముఖ్యమైన చక్కని వేదిక అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.మండలం కేంద్రమైనకిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరి రావు పంతులు ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన మెగా పీటీఎం కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఇతర అధికారులతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి ఎన్సిసి విద్యార్థులు, హెచ్ఎం రమణి కుమారి, ఎస్ఎంసి చైర్మన్ ఆళ్ల బాబులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలోనే కిర్లంపూడి హైస్కూల్ ప్రత్యేకమైనదన్నారు. కిర్లంపూడిలో చాలా ప్రైవేటు స్కూల్స్ ఉన్నప్పటికీ ఈ హై స్కూల్లో సుమారుగా ఏడు వందల మంది విద్యార్థులు విద్యను అభ్యసించడం గొప్ప శుభ పరిణామం అని వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెగా పీటీఎం కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల విద్య,ఆరోగ్యం ఇతర అంశాలను ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని చర్చించుకునేందుకు చక్కని అవకాశమని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లితండ్రి సద్వినియోగం చే స ు కో వా ల న్నా ర ు. ఎా ం.. శా ల ల లో విద్యార్థులకు,తల్లిదండ్రులకు సిద్ధం చేసిన భోజనం నాణ్యతను ఎమ్మెల్యే జ్యోతుల పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి కిర్లంపూడికి డిగ్రీ కళాశాల తీసికొస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.పదోతరగతిలో 500 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎంసి చైర్మన్ ఆళ్ళ బాబులు సొంత నిధులతో సమకూర్చిన మెమొంటోలను ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదగా అందజేశారు.విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్లాదకర వాతావరణంలో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి,తోట గాంధీ,ప్రత్యేక అధికారులు సత్యనారాయణ,బి శ్రీనివాసరెడ్డి,ఎంఈఓ టి జోసెఫ్,ఎంపిడివో బి.హరికృష్ణ, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు,నాయకులు చదరం చంటిబాబు,శరకణం రాజబాబు, తూము కుమార్,కుర్ల చినబాబు,కాళ్ళ వెంకటేష్,ఆళ్ళ శ్రీమన్నారాయణ,అల్లు శివ రామకృష్ణ,గోకేడ రాజా, గంధం ప్రభాకర్,ఎస్ఎస్ రాంకుమార్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మనోవికాసానికి సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తోడ్పడాలి.

### ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చదువుల పండగకు విశేషమైన ఆదరణ లభిస్తుందని ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహామూర్తి అలియాస్ బుజ్జి అన్నారు.ఏలేశ్వరం మండలం లింగంపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ డే సమావేశానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు ఏలేరు సాగునీటి సంఘం 2 అధ్యక్షులు ఎస్ జి వి సుబ్బరాజు (బ్యాంకు రాజు ) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే లింగంపర్తి ఎంపీటీసీ సభ్యులు వరుపుల దుర్గ వేణి . అలమండ నాగు . సొసైటీ మాజీ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వరుపుల వెంకటేశ్వరరావు ఎం ఈ ఓ వి.అబ్బాయి లు కూడా హాజరై అత్యంత వైభవంగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నా ఈ పేరెంట్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలకు తగినట్లుగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలన్నారు. రాబోయే తరానికి నేటి విద్యార్థులే నాయకత్వం వహించబోతున్నారని ఉత్తమమైన నాయకత్వం దేశాన్ని ప్రగతి బాటని పట్టిస్తుందని వారు వెల్లడించారు. మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న అంతర్గత విజ్ఞానాన్ని ఉపాధ్యాయులు గ్రహించి వారి తల్లిదండ్రులతో పేరెంట్స్ డే నాడు చర్చించి ఉత్తమమైన సూచనలు చేయాలని ఆ విధంగా విద్యార్థుల మనోవికాసానికి దేశ భవిష్యత్తుకు రాష్ట్ర భవిష్యత్తుకు జిల్లా భవిష్యత్తుకు అలాగే మండల గ్రామ భవిష్యత్తులకు విద్యార్థులలో ఉత్తమమైన మార్గాలల్లో పయనించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ వరుపుల వెంకటేశ్వరరావు మండల విద్యాశాఖ అధికారి బి. అబ్బాయి పాల్గొని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ డే లో పాల్గొన్న తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్

ప్రజా భూమి శంఖవరం



శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో నిర్వహించిన చదువుల పండుగ మెగా పేరెంట్ టీచర్ సమావేశం లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో ప్రత్తిపాడు నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సుజాత, ఎస్ఎంసి చైర్మన్ కేలంగి సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు .విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కీర్తి సుభాష్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా 44వేల ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్లు నిర్వహించి పాఠశాలల్లోని సమస్యలపై చర్చించిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి దక్కుతుందన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్యమైన పథకాలకు ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు సామాజిక కార్యకర్త డొక్కా సీతమ్మ పేర్లు పెట్టారని, రాజకీయ పార్టీల రంగులు,నేతల బొమ్మలు లేకుండా 1 నుంచి 12 తరగతుల విద్యా ర్థులకు పాఠశాలల పునఃప్రారంభం రోజునే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ అందించారన్నారు.విద్యార్థులకు పుస్తకాల మోత లేకుండా విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ వారీగా ఒకే పాఠ్యపుస్తకం కాన్సెప్ట్ ను అమలుచేశారన్నారు.మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం వినియోగిస్తున్నారని విద్యార్థులకు వారి అవసరాలు తీరుస్తున్నారని అన్నారు.కనుక విద్యార్థులు చేయాల్సింది బాగా చదువుకుని ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు చదుకున్న పాఠశాలకు మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కీర్తి నాగేశ్వరావు,కేళంగి బుచ్చిరాజు, కేళంగి సూర్యారావు, కందా సత్యనారాయణ,పిల్లా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పిటియం 2.0 కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి, విఆర్.పురం.

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం కార్యక్రమంలోని భాగంగా తల్లిదండ్రులు అధ్యాపకులు ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. జరిగిన ఆత్మీయ సమావేశంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో కొన్ని ఆటలాడించారు. తదుపరి గత సంవత్సరం జిల్లాలోనే ప్రతిభ కనపరిచిన విద్యార్థులతో వారు ప్రసంగింపచేశారు. ఈకార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ను, ప్రభుత్వ పాఠశాలల్లో ను కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో వసతులు కల్పించి మిమ్మల్ని ప్రోత్సహించి విద్యార్థుల భవిషత్కు మార్గం వేస్తుందని, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం

## పాఠశాలల పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న
## మంత్రి కందుల దుర్గేష్ టిడిపి, నియోజకవర్గ ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారం

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు




నిడదవోలు నియోజకవర్గం పలు మండలాలలో జరిగిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి ఏపీ ఎస్ ఎస్ డిసి చైర్మన్ నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూర్గుపల్లి శేషారావు తో కలిసి ఆయా పాఠశాలలకు హాజరై విద్యార్థులను విద్యార్థులను తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యాన్ని వారు అభినందించారు. ఉండ్రాజవరం మండలం, ఉండ్రాజవరం ఎం.వీ.ఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్–టీచర్ మీట్ లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఏపీ ఎస్ఎస్డిసి చైర్మన్ బూరుగుపల్లి శేషారావు అనంతరం నిడదవోలు పట్టణం,జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు మెగా పేరెంట్–టీచర్ మీట్ లోనునిడదవోలు నియోజకవర్గం, ఉండ్రాజవరం మండలం, ఉండ్రాజవరం నందు ఉచిత కుట్టు శిక్షణ(టైలరింగ్ ట్రైనింగ్) సెంటర్ ను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఏపీ ఎస్ఎస్బిసి చైర్మన్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి,కాజులూరు.




ప్రతి విద్యార్థి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని తమ తమ ఆసశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కాజులూరు కాలేజీలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారుఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్తు బంగారు బాటలు వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.విద్యా హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు చేయడంతో పాటుగా మన విద్యామిత్ర కిట్లకి రాజకీయ నాయకుల పేర్లు కాకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి గొప్ప విద్యావేత్తల పేర్లు పెట్టడం జరిగింద న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ ప్రేరణ కాదనీ విద్యా ప్రేరణే మాత్రమే ఉండాలని ఆయన స్పష్టం చేశారు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన పోషక విలువలతో కూడిన భోజనం అందించడానికి స్థానిక అవసరాలను బట్టి బియ్యం, కూరగాయలు, పోషకాహారం అందేలా అన్ని విధాల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ పిల్లలు అంతా కలిసి నడిచి తేనే భవిష్యత్తు వెలుగులోకి వస్తుందన్నారు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఠాగూర్, ఎంపీపీ మాత భారతి మురళి, బిజెపి సీనియర్ నాయకులు సలాది వీరబాబు, యాళ్ళ రవి, నీటిసంఘం అధ్యక్షులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పాత్ర కీలకం.
### మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ లో సిఇఓ.

ప్రజాభూమి,కాజులూరు.



విద్యలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులదే కీలకపాత్రని జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు అన్నారు. ఈ మేరకు బుధవారంమెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి కాజులూరు మండలం జగన్నాదగిరి జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా తల్లిదండ్రులకు విద్యపై అవగాహన పెంపొందించేందుకు ఈకార్యక్రమంలో ప్రభుత్వం నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు అధిక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు

విద్యార్థులను టీవీలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులదేనని ఆయన స్పష్టం చేశారు. పిల్లలు చదువుకునే సమయంలో ఇంట్లో టీవీలు ఆపివేయాలని, చదువు ఒక్కటే నిజమైన ఆస్తి అని, అది ఎప్పటికీ పోదని పేర్కొన్నారు. కాజులూరు ఎంపీడీవో జె .రాంబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాధ్యత క్రమశిక్షణతో చదివి ఉన్నతమైన విద్యను అభ్యసించి భవిష్యత్తులో తమ తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా మెలగాలని విద్యార్థులకు సూచించారు.స్కూల్ సంబంధించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు కనీస విద్యాబుద్ధులు నేర్పితే స్కూల్లో తాము తల్లిదండ్రులు పట్ల ఎలా మెలగాలి గురువులు పట్ల ఎలా గౌరవంగా ఉండాలి సమాజంలో ఏ విధంగా మెలగాలి అనే దానిపై విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో మంచి పౌరుడిగా తీర్చిదిద్దే బాధ్యత గురువులుగా తమ బాధ్యతని అన్నారు అనంతరం గ్రామంలో కొన్ని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయబడిన కుటుంబాలను ఎంపీడీవో జె. రాంబాబుతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని తామంతా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి రాబోయే తరానికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తామని విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులు ప్రతిజ్ఞ చేయించారు.

## రాజోలు తహసిల్దార్ కార్యాలయంపై ఎసిబి దాడులు

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలుతహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఎ సి బి అధికారులు దాడులు నిర్వహించారు. ఆర్ ఐరాంబాబు 20వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు.ఎసిబి డీఎస్పీ కిషోర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.ఫైర్ ఆఫీసర్ గా పని చేస్తూ మరణించిన బైరిశెట్టి బాలకృష్ణకు సంబంధించి ఎఫ్ ఎం సి సర్టిఫికెట్ విషయంలో అతని భార్య గుబ్బల కృష్ణ తులసి నుండి రూ.15,000 గతంలో లంచం తీసుకున్నారని ఇప్పుడు నో ప్రాపర్టీస్ నో ఎర్నింగ్ సర్టిఫికెట్ కోసం రూ.20,000 డిమాండ్ చేశారని ఈరోజు లంచం సొమ్ము ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని తెలిపారు.ఈ దాడిలో సీఐలు ఎన్.వి .భాస్కర రావు,వై సతీష్ కుమార్ డి.వాసుకృష్ణ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## ప్రవచనకర్త చాగంటి సత్కరించిన ఏపీ బిజెపి అధ్యక్షులు.

ప్రజాభూమి,కాజులూరు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ దంపతులు వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని గురుపూజోత్సవం సందర్భంగా ప్రముఖ ప్రవచన కర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ డా! చాగంటి కోటేశ్వరరావు ని సత్కరించి వారి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ చాగంటి వారితో అనేక ఆధ్యాత్మిక విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత , రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పాల్గొన్నారు.

## సమాజభాగస్వామ్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



సమాజ భాగస్వామ్యఉన్నప్పుడే ఏ రంగమైనా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం విశ్వసించి మెగా పిటీఎం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిం దని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు గురువారం మామిడి కుదురు మండలంలో జూనియర్ కళాశాల మరియు శ్రీ గోక రాజు గణాధిపతి జడ్పిహెచ్ఎస్ పాఠశాల , పేరూరు అక్షర ఇంటర్నేషన ల్ పాఠశాలలో మెగా పిటీఎం కార్యక్రమాలు నిర్వహణ తీరును పరిశీ లించారు. అదేవిధంగా జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ ల్యాబ్, విద్యా సంస్థలలో వసతులు, మరుగుదొడ్లు ఆరో ప్లాంట్లు నిర్వహణ తీరును తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో నిర్వహి స్తున్న మెగా పి టి ఎం కార్యక్ర మాలను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు ఆదే శాలు జారీ చేశారు. విద్యా ర్థుల ఉజ్వల భవిష్యత్తుకు అందరూ సమన్వయంతో పాటుపడాలని సూచించారు విద్యాభివృద్ధిలో కూడా సమాజం కీలక భాగ స్వామి కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అన్నారు పేద రికంలేని సమాజ నిర్మా ణమే ధ్యేయంగా విద్యారంగంలో అనేక సంస్కరణలను ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు పాఠశాల మధ్య సంబంధాలను బలపరచడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి రాబోయే 2047 సంవత్స రాంతానికి స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సంకల్పించారన్నారు ఇందులో భాగంగానే పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఆదర్శ వంతంగా నిర్వహించారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాల మధ్య ఒక దృఢమైన బంధాన్ని ఏర్పరచడానికి ఉద్దేశిం చిన కీలకమైన కార్యక్రమన్నారు తల్లిదం డ్రులు తమ పిల్లలు విద్యా పరంగా, ప్రవర్తనా పరంగా ఏ స్థాయి లో ఉన్నారో, సమాజ అంశాల పట్ల ఎలాంటి అవగా హనా కలిగి ఉన్నారో తెలుసు కోవడం తోపాటు, అర్థం చేసుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యా యులు, తల్లిదండ్రుల నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటు న్నారని అంశాలపై మంచి అవగా హన పెం పొందిం చారన్నారు అదేవిధం గా తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల నుండి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో పరస్పరం తెలుసుకునేందుకు ఒక మంచి వేదికగా పిటిఎం నిలి చిందన్నారు విద్యారంగంలో మరో వినూత్న ముందడుగు పడిందన్నారు ప్రతి విద్యార్థి తల్లి పేరున గ్రీన్ పాస్ పోర్టు మొ క్కలు నాటే కార్యక్రమం నిర్వ హించారన్నారు. మొక్క నాట డంతో పాటు ఆరు నెలల పాటు మొక్క సంర క్షణ బాధ్యత తీసుకున్నాం న్నారు డొక్కా సీత మ్మ మధ్యాహ్న భోజనం పేరెం ట్స్, టీచర్స్, ప్రజాప్రతి నిధులతో ఒక పండగ వాతావరణం లో కలసి సహపంక్తి భోజనాలు నిర్వహించారన్నారు

పాఠశాలల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచ డమే లక్ష్యమనీ పేరెంట్ టీచర్ మీటింగ్ ను ప్రధా నోపా ధ్యాయుల ఆధ్వ ర్యంలో నిర్వ హించారన్నారు ఈ పేరెంట్ టీచర్ మీటింగ్ సమావేశాల్లో విద్యార్థుల విద్యా పురోగతిపై, బోధన ప్రమాణాలపై, మౌలిక సదు పాయాల అవసరాలపై తల్లిదండ్రులకు వివరణ ఇచ్చా రన్నారు. అలాగే ప్రతి విద్యా సంస్థ తమ కార్యా చరణ ప్రణాళిక, లక్ష్యాలు, అమల వుతున్న పథకాలపై వివరాలను తెలిపారన్నారు తల్లిదం డ్రుల నుంచి ఫీడ్బ్యాక్ సేకరించడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపర్చే లక్ష్యంతో సమావేశాలు జరిగాయన్నా రు.మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ 2.0 ద్వారా ఈ కార్య క్రమంలో ఆయా ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలల, ప్రిన్సిపాళ్ళు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను సమూలంగా తీర్చేదిద్దాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...!

### రత్నంపేటలో పండుగలా మెగా పేరెంట్ టీచర్స్ మీట్.
### విద్యార్థులతో మమేకమైన మంత్రి సుభాష్ .

ప్రజాభూమి, రామచంద్రపురం.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్ టీచర్స్ మీట్ మంత్రి వాశంశెట్టి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గంలో ఒక పండుగలా కొనసాగింది. ఈ మేరకు గురువారం మంత్రి సుభాష్. రామచంద్రపురంలో రత్నంపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీట్ కు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు . ఈసందర్భంగా మంత్రి సుభాష్ విద్యార్థులతో మమేకమై వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను స్కూల్ విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. తొలుత ఆకుల తారకేశ్వర్ అనే ఏడవ తరగతి విద్యార్థిని వేదిక పైకి పిలిచి మంత్రి మీ స్కూల్లో పరిస్థితిలు ఎలా ఉన్నాయి అని అడగగా అన్ని బాగున్నాయి సార్ యూనిఫాం నచ్చింది , బుక్స్ ఇచ్చారు ,మధ్యాహ్నం భోజనం కూడా బాగుంటుంది మా అమ్మ అకౌంట్లో ప్రభుత్వం వేసిన డబ్బులు కూడా పడ్డాయి సార్ అంటూ చిరునవ్వుతో ధైర్యంగా వివరించాడు. దీనికి మంత్రి సుభాష్ స్పందిస్తూ ఎంత సొమ్ము మీ అమ్మగారి అకౌంట్లో పడ్డాయి ?అని ప్రశ్నించగానే 13 వేలే పడ్డాయి సార్ అంటూ చురుగ్గా జవాబు ఇచ్చాడు. అదేంటి 15 వేలు పడాలి కదా? మిగిలిన 2 వేలు ఎవరు తీసుకున్నారు నేనా? మంత్రి లోకేషా అని నవ్వుతూ ప్రశ్నించడంతో ఆ విద్యార్థి స్కూల్ డెవలప్మెంట్ కి తీసుకున్నారు సార్ అంటూ గడుసుగా సమాధానం చెప్పి అందరిని ఆశ్చర్యానికి గురి చేశాడు.పర్లేదు అన్ని



విషయాలు బానే తెలుసుకున్నావు అంటూ మంత్రి సుభాష్ ముసి ముసిగా నవ్వుకున్నారు.దీంతో పక్కనే ఉన్న రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల ఆవిద్యార్థిని అభినందించారు. అనంతరం మంత్రి సుభాష్ విద్యార్థుల మధ్యలోకి వెళ్లి నేలపై కూర్చొని విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు మంత్రి సుభాష్ ప్రజలకు చేస్తున్న ఆర్థిక పరమైన సేవలుపై ఆయన ఎదుట మాట్లాడడంతో మంత్రి మురిసి పోయారు ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను సమూలంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని అన్నారు. వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయ బదిలీలు పూర్తిచేసి, డీఎస్సీ నిర్వహించి, విద్యార్థుల ఉపాధ్యాయుల కొరత అన్ని పోస్టులను నింపే చర్యలు తీసుకున్నామన్నారు. త్వరలోనే మన పాఠశాలలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు పూర్తి స్థాయిలో సిద్ధం చేసామన్నారు.ఈ విజయాల్లో మీ అందరి భాగస్వామ్యం ఎంతో గొప్పదనీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ పిల్లలు అంతా కలిసి నడిచి తేనే భవిష్యత్తు వెలుగులోకి వస్తుందన్నారు . విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి టీచర్స్ పనితీరు, హైస్కూల్లో ఉన్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. దీంతో ఇక్కడకు మంత్రి సుభాష్ రాకతో ఈకార్యక్రమం బుధవారం ఉత్సాహ భరితంగా విన్నూత్న రీతిలో జరిగింది. ఈకార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలి శెట్టి చంద్రశేఖర్, టిడిపి నాయకులు మేడిశెట్టి శేషారావు, జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ కెవిఆర్ రాజు, ఎం ఈ ఓ లు వీర్రెడ్డి, నాగేశ్వరి లు,హెచ్ఎం వి .సుబ్బారావు, ఇన్చార్జి హెచ్ఎం ఎన్ .ఎస్. పద్మావతి ,విద్యార్థులు, తల్లిదండ్రులు.తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలుగు దీసేలా చెప్పేదే పేరెంట్స్ మేట్.
### మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ.

ప్రజాభూమి,కాజులూరు .

విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకను వెలుగు దీసేలా తెలియజెప్పే కార్యక్రమమే పేరెంట్స్ మీటూ అని కాజులూరు మండలం బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారంఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ శాఖా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే 2.0 కార్యక్రమం మంజేరు గ్రామంలో పండుగలా జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో ఉపాధ్యాయులకు అనుసంధానం చేసి, తమ పిల్లలను వైవిద్య బరితంగా, వారిలో ఉన్న సృజనాత్మక వెలుగు తీసేలాగా తల్లిదండ్రులకు తెలియచెప్పే కార్యక్రమం మెగా పేరెంట్స్ డే, అని మండల అధ్యక్షులు అన్నారు, ఇలాగ పేరెంట్స్ తో సమావేశం నిర్వహించి వారు సూచనలమేరకు పిల్లలకు విద్యాభ్యాసం చేయడం ఉపాధ్యాయులు చాలా ఆనందంగా స్వీకరిస్తున్నారని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చాలా బలమైనది, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు, కాజులూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,



జూనియర్ కళాశాలలో, జిల్లా పర్యావరణ పరిరక్షణ కో కన్వీనర్ సలాదివీరబాబు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా ఉచితంగా విద్యార్థులకు అందించే బుక్స్ మెటీరియల్ ని పరిశీలించి ఈ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చి, ఉత్తీర్ణులై ప్రతిభను చాటుకునేలా ఉంటుందని అన్నారు, అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు, గురు పౌర్ణమి సందర్భంగా గురువులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, గండి బాబ్జి యాళ్ల రవికుమార్, బొడ్డు వీర కృష్ణ ,కూటి రంజిత్ కుమార్, పెంటపాటి పెద్దరాజు, పడాల పాండురంగ, యాళ్ల సత్తిబాబు, బండారు సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఓ ఎన్ జిసి బావి నుండి గ్యాస్ లీకేజి పట్ల భయాందోళన చెందనవసరంలేదు ఆర్ డి ఓ కెమాధవి

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మామిడికుదురు మండలం పాశర్లపూడి లంక ఓ ఎన్ జిసి క్షేత్రంలో వెల్ పి ఎస్ సి వి, రిగ్గు నెంబర్ ఈ 2000– 3 లో డ్రిల్లింగ్ చేస్తుం డగా అత్యధిక పీడనంతో ఒకేసారి పెద్ద శబ్దంతో మడ్ తో కూడిన గ్యాస్ ఎగిసిపడి పరిస్థితి శృతిమించడంతో ఓఎన్జిసి సాంకేతిక బృందం చాకచక్యంగా వ్యవహరించి బోరుబావి నుండి లీకేజీని అరికట్టారని ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని గ్రామస్తులు భయాందోళన కు గురికావలసిన అవసరం లేదనీ ఆర్డీవో కే మాధవి తెలిపారు. గురువారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఈ నెల తొమ్మిదో తేదీ రాత్రి 7:45 నిమిషాలకు రిగ్ నుండి మడ్ తో కూడిన శబ్దం, గ్యాస్ లీకేజ్ అంశాలపై వివ రించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యొక్క డ్రిల్లింగ్ కార్యకలాపాలు గత 77 రోజులు గా కొనసాగుతు న్నా యని, ఈనెల తొమ్మిదో బుధవారం తేదీ రాత్రి 7:45 నిమిషా లకు డ్రిల్లింగ్ చేస్తుం డగా మడ్ తో కూడిన గ్యాస్ లీకేజ్ పెద్ద శబ్దం రావడంతో గ్రామస్తులు భయాందోళ నకు గురి అయ్యారన్నారు.ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని ఎటు వంటి భయాందోళనకు గురి కావలసిన అవసరం లేద న్నారు. ఇప్పటివరకు ఈ డ్రిల్లింగ్ పాయింట్ లో 2,866 మీటర్ల లోతున డ్రిల్లింగ్ యాక్టివిటీ కొనసాగించారని ఇంకా 46 మీటర్లు ఒక నెల పాటు డ్రిల్లింగ్ చేయా ల్సిందన్నారు. డ్రిల్లింగ్ పాయింట్లో చమురు సహజ వాయువుల స్థితిగ తులను మరొక్కసారి క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.చమురు సహజ. వాయి నిక్షేపాలు డ్రిల్లింగ్ పాయింట్లో ఉన్నాయని మరొకసారి నిర్ధారించిన పక్షంలోనే ఓఎన్జిసి నిపుణుల పర్యవేక్షణలో పూర్తి భద్రత నియంత్రణ చర్యల నడుమ తదుపరి డ్రిల్లింగ్కు అనుమతించడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు. బోరు బావి పైప్ లైన్లు ఏర్పాటు వంటి ప్రక్రియకు సంబంధించి మరొక నెల సమయం పడుతుందన్నారు.ఓఎన్జిసి సిబ్బంది చాకచక్యంతో లీకేజీలు అదుపులోకి తేవడంతో ప్రమా దం తప్పిందని గ్రామస్తుల ఎవరు భయాందోళనకు గురికావలసిన పనిలేదని. ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి జి జి ఎం రఘుమీనన్ నేతృత్వం లోని బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రౌతులపూడి మండలంలో ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు

ప్రజాభూమి రౌతులపూడి



రౌతులపూడి మండలం ములగపూడి, గ్రామాల్లో సాయిబాబా విగ్రహాలకు పాలాభిషేకా ఆలయంలో మహిళలు స్వామివారికి గురువారం పంచామృత అభిషేకాలు నిర్వహించారు. స్వామివారు తమకు అన్ని వేళల మా కుటుంబాలకు తోడు ఉంటున్నారని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గురు భవాని నూకరాజు, అర్చకులు, అని సింగరాజు మరిన్ని రాజు విరివిగా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాయినాధుని దర్శించుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో వెలసిన మొట్టమొదటి షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం గురు పౌర్ణమి పురస్కరిం చుకొని సాయినాధుని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జిలు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి కౌన్సిలర్ కోడి రమణ లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు మురళి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య ఎంపీ అవినాష్ రెడ్డిని దుశాల్వాలతో,పూలహారాలతో సత్కరించారు. అంతకుముందుగా ఆయనను పూర్ణకుంభంతో బ్యాండ్ వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలోని ప్రతి అలంకరణను ఆయన తిలకించారు. అక్కడికి వచ్చిన భక్తులను పేరుపేరునా పలకరించారు. అనంతరం ఆలయ అర్చకులు గురుపౌర్ణమి విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, నగిరిగుట్ట నాగరాజు, సోపాల వీర, తదితరులు పాల్గొన్నారు.

# యోగ గురువు గురివిరెడ్డిని సన్మానించిన భారతీయ జనతా పార్టీ నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్లలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో గురు పూర్ణిమ సందర్భంగా. ప్రముఖ యోగా గురువు. సీనియర్ పాత్రికేయులు. పి. గురివిరెడ్డిని. శాలువాతో సత్కరించి. పూలమాలవేసి సత్కరించి ఆశీర్వచనాలు తీసుకున్న బిజెపి నాయకులు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారోజు రమణాచారి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ. అనుబంధ సంస్థలైనటువంటి ఆర్ఎస్ఎస్. విహెచ్పి. బజరంగ్ దళ్ మొదలగు సంస్థలన్నింటిలో కూడా. ఈ గురు పౌర్ణమి నాడు గురువులను సన్మానించుకోవడం. వారి పాద పద్మములకు నమస్కరించి వారి నుంచి ఆశీర్వచనాలు తీసుకోవడం ఎన్నో ఏళ్లుగా వస్తున్నది ఇలాంటి కార్యక్రమాల వల్ల వచ్చే తరాలకు గురువుల యొక్క విశిష్టత గురువుల నుంచి వచ్చే మంచి అలవాట్లను వారిచ్చే సందేశాలను మనము స్వీకరించినట్లయితే మన జీవితాలు మంచి మార్గంలో నడుస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ పల్లంశెట్టి పందరి. మాజీ ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం.మండల ఉపాధ్యక్షులు పోకల బ్రహ్మయ్య. మండల కార్యదర్శి డి. మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి: సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీట్ 2.0 పోరుమామిళ్ల ఓఎల్ఎఫ్ బాలికల జూనియర్ కళాశాలలో సిస్టర్ ట్రీసా, ప్రిన్సిపల్ డెల్ సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించేందుకు సంవత్సరానికి విద్యా దీవెన రూ 15000, ఇంట్లోఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి అందివ్వడమే కాకుండా విద్యార్థులకు వసతి దీపన అన్ని వసతులను ఏర్పాటు చేశారని విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు కళాశాలలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నెలకు ఒకసారి నిర్వహించే పేరెంట్స్ మీటింగ్ లో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల స్థితిగతులను తెలుసుకోవాలని సూచించారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు: భక్తులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్ సమీపంలో వెలసిన షిరిడి సాయిబాబా మందిరం లో గురువారం గురు పౌర్ణమి సందర్భంగా సాయి నాధునికి ఆలయ అర్చకులు విశిష్ట అలంకరణతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిం చినారు. భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి షిరిడి సాయినాధుని దర్శించుకుని కాయ, కర్పూరం సమర్పించుకుని, తీర్థ ప్రసాదాలు తీసుకొని సాయినాధుని సేవలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు దాదాపు నాలుగు వేలమంది భక్తులకు అన్నదానాలు ఏర్పాటు చేసినారు. సాయి సేవా సమితి సభ్యులు నిరంతరం కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరువైన విద్య ఒంటిమిట్ట పంచాయతీ సెక్రెటరీ సుధాకర్





ప్రజా భూమి ఒంటిమిట్ట:

ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం, విద్యార్థులకు ఎంతో చక్కగా ఉపాధ్యాయులు బోధిస్తున్నారని ప్రైవేటు కళాశాలలకు ఏమాత్రం తగ్గడం లేదని ఒంటిమిట్ట పంచాయతీ సెక్రెటరీ సుధాకర్ అన్నారు గురువారం నాడు కొత్తపల్లి ఎంపీపీ స్కూల్లో మెగా పేరెంట్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు వసతులు సక్రమంగా లేక అనేక ఇబ్బందులు పడే వారిని ప్రస్తుతం నూతనంగా నిర్మించిన భవనాలలో అనేక వస్తువులు విద్యార్థులకు కల్పించడం జరిగిందని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలని ఆయన అన్నారు స్కూలు ఉపాధ్యాయులు గీత, మరియు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన తల్లికి వందనం కార్యక్రమం వల్ల ఎందరో విద్యార్థు లు తల్లిదండ్రులకు నగదు జమ ఐ లబ్ధి పొందారని అన్నారు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు చదువుకునేందుకు అనుకూలంగా మంచి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపేందుకు ఉత్సాహం చూపాలని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటారు ఆటల పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థ అభివృద్ధికి ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అహర్నిశలు కృషి

## మెగా పీటీఎం తో విద్యా ప్రమాణాలు మెరుగు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్రంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని,మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్( మెగా పీటీఎం)తో విద్యా ప్రమాణాలు మరింత మెరుగవుతాయని పులివెం దుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. ఈ సందర్భంగా గురువారం పులివెందుల పట్టణంలోని గాడిచర్ల వీధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో విద్యా వ్యవస్థ అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా మెగా పీటీఎంను నిర్వహిస్తున్నామన్నారు. ఇటువంటి సమావేశం నిర్వహించడం దేశంలో మొట్టమొదటి సారన్నారు. ఈ సమావేశం ముఖ్యోద్దేశం విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడమేనన్నారు. అటు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థు ల ,విద్యా ప్రగతిని మరింత పెంచడానికి ఈ సమావే శం ద్వారా వీలు కలుగుతుందన్నారు. ఇటువంటి సమావేశాలు నెలకొకసారి నిర్వహించుకోవాలని, దీనివల్ల తమ పిల్లల చదువుతో పాటు ప్రభుత్వ పాఠశాలలు,హాస్టళ్ల నిర్వహణా తీరు తల్లిదండ్రులు ప్రత్యక్షంగా తెలుసుకోగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో ఆక్రమణలు తొలగించ కుంటే నిరాహారదీక్ష

### రంగసముద్రం చెరువు నీటిసంఘం అధ్యక్షుడు చెరుకూరి వీరచెంద్రాయుడు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం చెరువులో ఆక్రమణలు తొలగించక పోతే తన కమిటీ సభ్యులతో కలిసి నిరాహారదీక్షలకు పునుకుంటామని రంగసముద్రం చెరువు నీటి సంఘం చైర్మన్ చెరుకూరిచెంద్రాయుడు పేర్కొన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రంగస ముద్రం చెరువులో ఎటుచూసినా ఆక్రమణలు పెరిగిపోయి పంటలు, స్విమ్మింగ్ పూల్ ,విద్యుత్ లైన్ లు, తారు రోడ్లు, రెకుల షెడ్లు వేసుకున్నారన్నారు. వీటిపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టికి అర్జీల రూపంలో పిర్యాదు చేశామని, బద్వేలు తెలుగు దేశం పార్టీ ఇంచార్జిరితీష్ రెడ్డి అధికా లను ఆదేశించారు. కానీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సర్వే నెంబర్ 226. 227. 228, 916, 1194 లో కొందరు అక్రమంగా డికెటిపట్టాలు సృష్టించి, ఆన్ లైన్ చేయించుకున్నారన్నారు. చెరువు మధ్యలో తారురోడ్డు వేశారు. దానిని తొలగించి చెరువుచుట్టూ సర్వేచేయించి హద్దులకు రాళ్లు వేసి ఆక్రమణలు తొలగించి చెరువును కాపాడి రైతులకు నీటిని అందుబాటులో ఉంచేందుకుతాము పోరాటంచేస్తూనే ఉన్నామన్నారు. కడపజిల్లా కలెక్టర్, బద్వేలు ఆర్డిఒ వాటిని రద్దు చేసి, చెరువు చుట్టూ సర్వే చేసి హద్దులు కూడా వేశారన్నారు. కాని నీటిపారుదలశాఖ అధికారులు మాత్రం చెరువులో ఆక్రమణలు, స్విమ్మింగ్ పూల్, విద్యుత్ లైన్, తొలగిం చడంలో పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారు. వారు ఎలాంటి చర్యలు లేనందున వారి ఆక్రమణదారులు మితిమీరి పోతున్నారు. రంగసముద్రం చేరువులోసర్వే నెంబర్ 226 లో 135.5 ఎకర ములు, సర్వే నెంబర్ 227లో 41.1 ఎకరములు, సర్వే నెంబర్ 228 లో 8.56 ఎకరములు. సర్వేనెంబర్916 లో 21.48 ఎకరములు, సర్వేనెంబర్ 1194 లో 5.88 ఎకరాలు మొత్తం 211.40ఎకరములతో చెరువునిర్మాణం జరిగిందన్నారు. అయితేకొందరు వైస్సార్సీపి నాయకులు చెరువులో అడ్డంగా తారురోడ్డు వేయడంతో బయటివ్యక్తులు సర్వేనెంబర్227/1, ఖాతానెంబర్1313 లో 5-00 ఎకరములు, 227/1లో ఖాతా నెంబర్ 1316 లో సర్వేనెంబర్ 227/2.లోఖాతానెంబర్ 1808లో 2.09 ఎకరములు డికెటి సర్వే నెంబర్ 227/2 ఖాతా నెంబర్1809 లో4.04 ఎకరములు డికెటి సర్వేనెంబర్227/3 ఖాతా నెంబర్ 39లో 2.09 ఎకరములలో మొత్తం 23.70 ఎకరములు అక్రమ పట్టాలు ఇచ్చినట్లు నకిలీ పట్టాలు చూపుతున్నారు. అంతే కాకుండా సర్వేనెంబర్ 1194లో 5.88 ఎకరములు ఆక్రమించి ఏకంగా స్విమ్మింగ్ పూల్ నిర్మించి, అక్కడ రేకులషెడ్లు వేసి అక్రమంగా డబ్బులు సంపాదించు కుంటున్నారన్నారు. అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగిస్తారా లేక నిరాహారదీక్ష కు కూర్చోవాలో తేల్చాల్సి ఉందన్నారు.

## ఘనంగా మండలంలోని 56 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

ప్రజాభూమి ఒంటిమిట్ట:




విద్యార్థుల సర్వత్మక అభివృద్ధి, పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి దారి చూపే విధంగా మండలంలోని 56 పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అట్టహాసంగా సాగింది. మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న 3745 మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశాలకు హాజరై, పాఠశాలల్లో విద్యా ప్రమాణాల బలోపేతానికి ఉపాధ్యాయులతో చర్చించారు.పాఠశాలల్లోని మౌలిక సౌకర్యాల అభివృద్ధి, తాగునీరు, టాయిలెట్స్ నిర్వహణ, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థుల ప్రతిరోజూ హాజరు, గణిత-ఇంగ్లీష్ నైపుణ్యాల పెంపుదలకు తల్లిదండ్రులు సూచనలు చేశారు. మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ వెంకటసుబ్బయ్య మాధవరం జడ్పీ హైస్కూల్లో జరిగిన సమావేశంలో పాల్గొని, తల్లిదండ్రులతో మాట్లాడుతూ, 'పిల్లలు సకాలంలో స్కూల్‌కి రావడం, పాఠాలు చదవడం, పరిశుభ్రత పాటించడం, డిజిటల్ విద్య వినియోగం' వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల చొరవతోనే స్కూల్‌కి వెళ్లే పిల్లల సంఖ్య పెరుగుతుందని, వారిలో ఆత్మవిశ్వాసం ఏర్పడుతుందని తెలిపారు. పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులకు మొక్కలు అందజేసి ఎ ా త ా వ ం ణ పరిరక్షణలోభాగస్వామ్యమవ్వాలని సూచించారు. ఈ మెగా పిటిఎం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల ఫలితాలు తల్లిదండ్రులతో పంచుకుని, వీరి అభ్యాస మార్గంలో మార్పులు తీసుకురావాలని నిర్ణయించారు.ఈ సమావేశాల్లో పాఠశాల అభివృద్ధి కమిటీలు (ఎస్ఎంఎస్) ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు పాల్గొని విద్యా రంగం అభివృద్ధికి దారితీయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి పాఠశాలలో విద్యార్థుల పేరెంట్ హాజరు, సమస్యలపై చర్చ, పాఠశాల పరిశుభ్రత, స్మార్ట్ తరగతులు, లైబ్రరీ వినియోగం వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరగడం ద్వారా ఈ మీటింగ్ ఒక వైవిధ్యమైన విధంగా సాగిందని పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## 130 మంది విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

### తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టీడీపీ సినియర్ నేత మద్దూరు వెంకట్రామిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యా యుల, ఆత్మీయ సమావేశానికి టిడిపి సీనియర్ నేత మద్దూరి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయంఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవ డానికి పాఠశాల అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం విద్యార్థి ని ,విద్యార్థులకు 130 మందికి విద్యా సామాగ్రిని అందజేశారు. 160 మంది కి భోజనాలను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో సారెడ్డి గంగాధర్ రెడ్డి, ఉపాధ్యా యులు, అధికారులు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టైల్ హబ్ మెన్స్ వేర్ ను ప్రారంభించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని ముద్దనూరు రోడ్ లో సాయి భరత్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి లు నూతనంగా ప్రారం భించబోతున్న స్టైల్ క్లబ్ మెన్స్ వేర్ ప్రారంభోత్స వానికి విచ్చేసిన ఎంపీ వైఎస్ వినాష్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి, అనంతరం సాయి భరత్ రెడ్డి,అజయ్ కుమార్ రెడ్డిలతో మాట్లాడుతూ నాణ్యమైన దుస్తులు విక్రయించి కస్టమర్ల నమ్మకాన్ని చూరగొని మీ వ్యాపారం దిన దినాభివృద్ధి కావాలని ఆకాంక్షించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, కోడి రమణ పార్నపల్లి కిషోర్, ఓతూరు రసూల్, కౌన్సిలర్ మల్లికార్జున, బండి ప్రదీప్ రెడ్డి,వీరారెడ్డి, సురేంద్ర నాథ్ రెడ్డి పోరెడ్డి జశ్వంత్ రెడ్డి,తుపాకుల మహి,యోహాను లు పాల్గొని సాయి భరత్ రెడ్డి,అజయ్ కుమార్ రెడ్డి లకు మీ వ్యాపారం బాగా జరగాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి విద్యార్థికి లక్ష్యం అనేది ఉండాలి

### - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రతి విద్యార్థికి లక్ష్యం అనేది ఉన్నప్పుడే భవిష్యత్తులో రాణిస్తాడని కాబట్టి చదువుకొనే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదవాలని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ రవి, కళాశాల కమిటీ ఛైర్మన్ అబ్దుల్ గఫూర్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జూనియర్ కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. రాజ్యసభ నిధులతో విద్యార్థులకు కావాల్సిన రవాణా సౌకర్యం కూడ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కళాశాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా విద్యుత్ లైన్ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అ సమస్యను కూడ పరిష్కారం చేయడం జరుగుతుందని చెప్పారు. తల్లిదండ్రులు కూడ విద్యార్థులకు ప్రతి రోజూ కళాశాలకు పంపించి ఉన్నత చదువులు చదివించాలని కోరారు. తల్లిదండ్రుల కలను నిజం చేసేందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని కోరారు. చెడు అలవాట్లు అనేవి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతాయాని చెప్పారు. అనంతరం టిటిడి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు మాట్లాడుతూ మంచి ఆహ్లాదకరమైన ప్రదేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉందని కాబట్టి ప్రతి విద్యార్థి కళాశాలలో విద్యను అభ్యసించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం చాలా మంది కృషి చేశారని వారి నమ్మకాలను మమ్ము చేయకుండా బాగా చదివి కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. తల్లికి వందనం పేరుతో చదువుకొనే ప్రతి విద్యార్థికి రూ. 13 వేల చొప్పున ఎంత మంది పిల్లలు ఉన్న తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో డబ్బులను వేయడం జరిగిందని చెప్పారు. కాబట్టీ ప్రతి విద్యార్థి కళాశాలకు రావాలని కోరారు. అనంతరం మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెమొంటోలను పంపిణీ చేశారు. అంతకు ముందు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటిలను ఏర్పాటు చేశారు. అలాగే మొక్కలను కూడ నాటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి, కళాశాల ఛైర్మన్ అబ్దుల్ గఫూర్ బాషా, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా వైకాపా బీసీ సెల్ కార్యదర్శిగా గోవర్ధన్ యాదవ్

ప్రజా భూమి,రామచంద్రాపురం



రామచంద్రపురం మండలం అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన్ కు చిత్తూరు ఉమ్మడి జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాపై నమ్మకం ఉంచి పదవిని అప్పగించినందుకు ఉమ్మడి జిల్లా బీసీలకు న్యాయం జరిగేలా చేస్తానని తెలిపారు. పార్టీకి నా వంతు కృషి చేసి నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు

## అనుపల్లి లో పండుగలా మెగా పి టి ఎం సమావేశాలు

### గురువులకు ఘన సన్మానం.... విద్యార్థులకు గురువుల ఆశీర్వాదం.

ప్రజాభూమి,రామచంద్రాపురం.



నేటి సాంకేతిక సమాజంలో విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన సాంకేతిక విద్యను అలవర్చుకుంటే ఉజ్వల భవిష్యత్తును సాధించవచ్చుని రామచంద్రపురం మండలం మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. మండలంలోని అనుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన మెగా పిటిఎం సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యే విజ్ఞానాభివృద్ధికి నాందని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి, అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయుల అందించే నాణ్యమైన విద్యను పొందేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానికులందరూ కలసకట్టుగా తోడ్పాటున అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో %

## చంద్రగిరిలో శరవేగంగా క్రీడా వికాస్ కేంద్రం (ఇండోర్ స్టేడియం) పనులు...!

### ఎమ్మెల్యే పులివర్తి నాని కి కృతజ్ఞతలుతెలుపుకున్న ప్రజలు...

ప్రజాభూమి, చంద్రగిరి:




పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ. 1.53 కోట్లతో మంజూరైన క్రీడా వికాస్ కేంద్రం (ఇండోర్ స్టేడియం) పునఃనిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనుల పురోగతి పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ క్రీడా వికాస్ కేంద్రం నిర్మాణం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ఊపందుకుంది. భూమిపూజతో పనులు ప్రారంభం కాగా, ప్రస్తుతం నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. అధునాతన ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వస్తే యువ క్రీడాకారులకు ఎంతో మేలు జరుగుతుందని, చంద్రగిరి క్రీడా రంగంలో మరింత ముందుకు దూసుకెళ్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సత్య సాయి మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఎన్ఎస్ నగర్ లో వెలసిన సత్య సాయి బాబా మందిరంనందు ఘనంగాగురు.. గురు పౌర్ణమిమహోత్సవాగురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఉదయం ఓంకారము సుప్రభాత సేవ విష్ణు సహస్రనామ పారాయణం భజనలు సత్సంగ కార్యక్రమం మరియు నారాయణ శివ మరియు సేవ వివిధకార్యక్రమాలు భక్తులచే భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది

## బిజెపి రాష్ట్ర రామ్ మాధవన్ శుభాకాంక్షలు తెలిపిన ఐడి సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం విజయవాడ, భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్ విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ జి వి రెడ్డి మాధవ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జి వి రెడ్డి మాట్లాడుతూ మాధవ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందని నమ్మకముంది. పార్టీ కార్యకర్తలందరూ సమిష్టిగా పని చేస్తూ రాష్ట్రంలో బీజేపీ శక్తివంతమైన ప్రత్యామ్నాయంగా ఎదగడానికి కృషి చేయాలి," అని అన్నారు. అలాగే, ఆయన రాష్ట్ర ప్రభుత్వంతో అవసరమైన స్థాయిలో సహకారం అందిస్తూ, ప్రజల సంక్షేమ పథకాలు వారివరకు చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయిబాబాని దర్శించుకున్న తుడా చైర్మన్..

ప్రజాభూమి, చంద్రగిరి



గురు పౌర్ణమి ని పురస్కరించుకుని చంద్రగిరిలో వెలసిన శ్రీ శిరిడి సాయి మందిరానికి చేరుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి బాబా ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు బాబా దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు దివాకర్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. గురు పౌర్ణమి రోజున సాయిబాబాను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## శ్రీ సస్వరూపానందగిరి స్వామి వారిని దర్శించుకున్న సామంచి శ్రీనివాస్..!

ప్రజా భూమి, చంద్రగిరి:



గురు పౌర్ణమి సందర్భంగా చంద్రగిరి మండలం పరిధిలోని లలితా పీఠం వ్యవస్థాపకులు శ్రీ సస్వరూపానందగిరి స్వామి వారిని కలిసేందుకు భారతీయ జనతా పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పురుషోత్తం నాయుడు ఆహ్వానం మేరకు తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమానికి చంద్రగిరి భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ముందుగా జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ శ్రీ సస్వరూపానందగిరి స్వామి వారిని శాలవతో సన్మానించి ఆశీస్సులు పొందడం జరిగింది. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, చంద్రగిరి నియోజకవర్గ నాయకులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురళి, హేమాద్రి నాయుడు, వేణుగోపాల్ , ఓబులేష్, డి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంబాదురు పాఠశాలల పీ.టీ.ఎం కార్యక్రమం :ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలి కుప్పంబాదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కు విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు.లి జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ గీతాన్ని ఆలపించి పీ.టీ.ఎం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని .తల్లికి వందనం కార్యక్రమంలో విద్యార్థులనుఆశీర్వదించినతల్లితండ్రులు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా శాఖను మంత్రి నారా లోకేష్ తీసుకోవడం జరిగింది. విద్య వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిన మంత్రి నారా లోకేష్ గారు. విద్య వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రస్థానం లో నిలబెట్టాలని ముక్య ఉద్దేశం తో మంత్రి నారా లోకేష్ గారు విద్య వ్యవస్థను తీసుకోవడం జరిగింది.కుప్పం బాదురు పాఠశాలలో 245 మంది విద్యార్థులు చదువుచుండగా 216 మందికి తల్లికి వందనం రావడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే.




మిగిలిన వారికి అతి త్వరలోనే తల్లుల ఖాతాలో తల్లికి వందనం వస్తుంది అని తెలిపిన ఎమ్మెల్యే.గతం విద్యార్థులకు నాసిరకం బట్టలు పంపిణీ చేసిన వైసిపి పాలకులు.... దాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నాణ్యతతో కూడిన బట్టలను విద్యార్థులకు అందించడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే. కుప్పంబాదురు పాఠశాలలో చదివే విద్యార్థులకు ముఖ్య విజ్ఞప్తి ఉపాధ్యాయులు చెప్పిన విధంగా చదివి పాఠశాలకు, తల్లితండులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చిన ఎమ్మెల్యే. అనంతరం పాఠశాలలో విద్యార్థి తల్లిదండ్రులకు నిర్వహించిన



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేసిన ఎమ్మెల్యే గారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో ఫోటోలు దిగి కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకంలో భాగంగా పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు కమిటీ సభ్యులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే . విద్యార్థులకు పెట్టే భోజనంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు పాటించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మనిషి జీవితాన్ని మార్చే శక్తి చదువుకు వుంది...కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు..

### తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

ప్రజా భూమి, తిరుపతి

విద్యార్థులు పట్టుదల, కృషితో చదివితే జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోగలరని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. గురువారం తిరుపతి కొర్లగుంట లోని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. నేడు కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ గారి నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు,



ఉచితంగా యూనిఫామ్, షూ లు అందిస్తున్నారని, అదేవిధంగా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 13000 జమ చేయడం జరిగిందని తెలియజేశారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా ఈ విధంగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాలు లేవని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చానని గుర్తు చేశారు. చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు జీవితంలో కష్టాలను ఎదుర్కొనే శక్తి అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. గురువులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ



పాఠశాలల్లోని విద్యార్థుల తెలివితేటలను పెంచేందుకు త్వరలో ప్రతి పాఠశాలలో చెస్ క్రీడ పై శిక్షణ ఏర్పాటు చేస్తామని ఈ విషయాన్ని తాను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు వివరించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలకు తుడా తోపాటు తన వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని పాఠశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రవిచంద్రన్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ రవికుమార్, పాఠశాల చైర్మన్ వాణి, ఇన్చార్జి చైర్మన్ రహంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

ప్రజాభూమి, రామచంద్రపురం

మన పురాణాలలో వేదవ్యాసులు జన్మించిన రోజులు వ్యాస పౌర్ణమి గా, గురు పౌర్ణమి గా ప్రాచీన కాలము నుంచి యుగయుగాలుగా జరుపుకుంటారు మహావిష్ణువు వేద వ్యాసములుగా జన్మించారని పురాణాల ఇతిహాసం. 1908 సంవత్సరం నుంచి ఆషాడశుద్ధ పౌర్ణమిని గురు పౌర్ణమిగా, శ్రీ షిరిడి సాయిబాబా గురువుగా కొలిచిన రోజు కూడా గురు పౌర్ణమి గా పూజించే రోజే గురు పూర్ణిమ. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా చిత్తూరు ఉమ్మడి జిల్లా వెదురుకుప్ప మండలం వెంకటరెడ్డి కండ్రిగ గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం వేకువ జామున బాబాను సుప్రభాతంతో మేల్కొల్పి పాలు పెరుగు తేనె సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి ప్రత్యేక



పూజలు చేశారు. అనంతరం దీప దూప నైవేద్యాలతో పూజలు చేసి భక్తులకు బాబా దర్శనం కల్పించారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి బాబాను భక్తిశ్రద్ధలతో పూజించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో భక్తి శ్రద్దలతో భజన కార్యక్రమాలు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా పేరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమం

ప్రజభూమి మార్కాపురం

మార్కాపురం చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా చేయనట్లుగా రాష్ట్ర స్థాయిలో దాదాపు రెండు కోట్ల మంది తో ఒకేసారి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో మెగా పేరెంట్ మీటింగ్ 2.0 అద్భుతంగా జరుగుతుందని మార్కాపురం శాసన సభ్యులు..పాఠశాల అపూర్వ విద్యార్థి కందుల నారాయణ రెడ్డి పేర్కొన్నారు.. శతవసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం వేదికగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ 2.0 కార్యక్రమానికి మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ తో పాటు ముఖ్య అతిదిగా పాల్గొన్న ఆయన ప్రభుత్వం ఒక పక్క అభివృద్ధిని, మరో పక్క అనేక సంక్షేమ పథకాలతో సామాజిక వికాసాన్ని అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకుంటున్నదని.. అదే సందర్భంలో ప్రభుత్వ పాఠశాల లో ప్రతీ విద్యార్థి చక్కగా చదువుకునేలా ఏర్పాట్లు చేస్తున్నదని ఆ క్రమంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన భోజన పథకం ద్వారా ప్రతీ రోజు విద్యార్థులు అందరికీ నాణ్యమైన సన్న బియ్యంతో చక్కటి భోజనం, ప్రతీ విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ లో బాగంగా పుస్తకాలు, నోట్స్, రెండు జతల యూనిఫాం, బెల్టు, షూ అందిస్తున్నామని, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి, వారి తల్లుల కళ్ళల్లో కాంతులు వెదజల్లడానికి ఇంటిలో ఎంత మంది పిల్లలున్నా, వారు ఏ పాఠశాలలో చదువుతున్నా, ప్రతీ విద్యార్థికి పదమూడు వేల రూపాయల చొప్పున తల్లికి వందనం అంటూ వారి ఖాతాలలో వేస్తున్నామని... కాబట్టి ఆ అవకాశం చక్కగా ఉపయోగించుకుని విద్యార్థుల భవిష్యత్తుకుబడిలోఉపాధ్యాయులతో పాటు, ఇంటి





దగ్గర తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని అప్పుడే సత్ఫలితాలు వస్తాయని ఆ దిశగా ప్రతీ తల్లీ తండ్రి కూడా బాధ్యత వహించవలసిందిగా అందరినీ కోరుతున్నానని అన్నారు. బాలుర ఉన్నత పాఠశాల కు 1200 మొక్కలు కేటాయించామని వెల్లడిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి గారుతొలగించలేని అవరోధాలు ఎన్ని ఎదురైనా మొక్కవోని దీక్షతో కృషి చేసి వాటిని తొలగించుకుని శిఖరాలను అందుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు లకు బహుమతులు అందజేశారు..ఈ కార్యక్రమంలో కందుల రామిరెడ్డి .. వక్కలగడ్డ మల్లిఖార్జున రావు..కౌన్సిలర్ కశెట్టి నగేష్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఏడుకొండలు, మార్కాపురం మండల విద్యా శాఖాధికారులు రామదాస్ నాయక్, శ్రీమతి శార్వాణి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులువై.సైమన్, , జి.యలరమేష్, వీరారెడ్డి, డోలా శ్యామల..దామోదరరెడ్డి.. ఆంజనేయులు, వినోద్ కుమార్, విశ్వేశ్వర రావు , కొండయ్య. .ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీశక్తి పీఠం మహాక్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు

ప్రజా భూమి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠంలో గురువారంఆషాఢ పౌర్ణమి - గురు పౌర్ణమి సందర్భంగా పరమ పూజ్య శ్రీ స్వామి వారు మరియు పూజ్య మాతాజీ వారి ఆధ్వర్యంలోతిరుపతి రాయల చెరువు లో వెలసిన శ్రీ శక్తి పీఠం మహా క్షేత్రంలో ఆషాఢ పౌర్ణమి– గురు పౌర్ణమి సందర్భంగా 500 కేజీల బియ్యము వండి అన్న కూటోత్సవం నిర్వహించారు. అనంతరం ఈ ప్రసాదాన్ని భక్తులకు పంచి పెట్టడం జరుగుతుంది చుట్టుపక్కల గ్రామాల వాళ్లకు తిరుపతి



నగరంలోని అనాధ ఆశ్రమాలు వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద వితరణ చేయడం జరిగినది అనంతరం శ్రీ చంద్ర కాళీ హోమం నిర్వహించారు.శ్రీ శక్తి పీఠ మహాక్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677